ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY




రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధ)	సా. 6.24
సహరి(గురు)	ఉ. 4.34

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమండ్రి	41.0	25.0



నేడు చంద్రబాబు ప్రజాగళం

రావులపాలెం, రామచంద్రపురంలలో బహిరంగ సభలు

రేపు కొవ్వూరు, గోపాలపురంలలో..

అమలాపురం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తొలిసారిగా టీడీపీ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ప్రజాగళం పేరుతో ఎన్నికల సభల్లో పాల్గొననున్నారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని రావులపాలెం, రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని ద్రాక్షారామ బహిరంగ సభలకు అశేష జనవాహినిని తరలించేందుకు టీడీపీ కూటమి శ్రేణులు కృషి చేస్తున్నాయి. ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీడీపీ నేతలు జన సమీకరణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ జోన్-2 ఇన్‌చార్జి సుజయ కృష్ణ రంగారావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం లోక్‌సభ అభ్యర్థి గంటి హరీశ్‌మాధుర్, కొత్తపేట, రామచంద్రపురం అసెంబ్లీల టీడీపీ అభ్యర్థులు బండారు సత్యానందరావు, వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. కొత్తపేటలో జరిగిన సమావేశంలో చంద్రబాబు సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు నిర్వాహకులు దిశానిర్దేశం చేశారు. రావులపాలెం సెంటర్లోని కెనాల్ రోడ్డులోను, ద్రాక్షారామలోని బోసుబొమ్మ సెంటర్ మూడు రోడ్ల కూడలిలో సభల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. చంద్రబాబు పర్యటన ద్వారా కోనసీమ జిల్లాలో కూటమి కేడర్‌లో జోష్ పెరగనుంది.

చంద్రబాబు పర్యటన ఇలా

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం అధినేత చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో బయలుదేరి 1.20కు బేగంపేట ఎయిర్‌పోర్టుకి వస్తారు. 2.30 గంటలకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకి వస్తారు. 2.50కు హెలికాప్టర్‌లో బయలుదేరి అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామ సమీపంలోని మల్లయ్యదొడ్డి వద్ద హెలిపాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి రావులపాలెం టీడీపీ ఆఫీస్ సెంటర్‌కు చేరుకుంటారు. సాయంత్రం 3.30 నుంచి 5 వరకు బహిరంగసభలో పాల్గొంటారు. 5.15కు రోడ్డు మార్గంలో బయలుదేరి రామచంద్రపురం మండలం ద్రాక్షారామలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గరకు చేరుకుంటారు. అక్కడ రాత్రి 7 గంటల నుంచి 8.30 వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం 8.45కు రోడ్డు మార్గాన బయలుదేరి రామచంద్రపురం వీఎస్ఎమ్ కాలేజీకి చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 4న 10.25కు రోడ్డు మార్గన బయలుదేరి వీఎస్ఎమ్ కాలేజీ గ్రౌండ్‌లో 10.30 నుంచి 1 వరకు జరిగే సభలో పాల్గొంటారు. భోజనం విరామం తర్వాత 2 గంటలకు రామచంద్రపురం 16 వార్డులోని కోరుకొండ రామకృష్ణ లే అవుట్ హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి హెలికాప్టర్‌లో కొవ్వూరులోని జరిగే బహిరంగ సభకు వెళతారు. అనంతరం రాత్రి నల్లజర్లలో జరిగే సభలో బాబు పాల్గొంటారు.



మీ మావయ్య వచ్చాడు : చిన్నారిని భుజంపై ఎత్తుకుని నడుస్తున్న పవన్..పట్టరాని ఆనందంలో బాలిక తల్లి



మరువం సార్ : చర్చిలో పవన్‌కు పాస్టర్స్ సన్మానం



దర్గాలో ప్రార్థనలు

అదిరిన రోడ్‌షో

జనం జేజేలు



హత్తుకున్న..అభిమానం.. దగ్గరైన దూరం : పిఠాపురాన మహిళను ఓదార్చుతున్న పవన్



యు.కొత్తపల్లిలో పవన్‌కు జ్ఞాపిక

48 గంటల ముందే దరఖాస్తు.. అయినను అనుమతిలేదు..

యు.కొత్తపల్లి సురక్ష ఫంక్షన్ హాలులో ఉప్పాడ, కొత్తపల్లి, వాకతిప్ప, కొండెవరం తదితర గ్రామాలకు చెందిన జనసేన వీరమహిళలతో పవన్‌కల్యాణ్ సమావేశం ఏర్పాటు చేశారు. కాసేపట్లో పవన్ ప్రసంగిస్తారనగా ఎన్నికల అధికారులు అడ్డంకులు కల్పించారు. 48 గంటల ముందే జనసేన వర్గాలు సమావేశం అనుమతికి దరఖాస్తు చేశారు. రోడ్‌షోకు, ఇతర సమావేశాలకు అనుమతిచ్చారు. కానీ కొత్తపల్లి సమావేశానికి అనుమతి లేదని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వచ్చి చెప్పారు. పవన్ కల్యాణ్ అధికారులతో చర్చించిన తర్వాత సమావేశం రద్దుకు జనసేన నిర్ణయించింది. చివరకు ఐదు నిమిషాలు మాట్లాడి సమావేశాన్ని ముగించారు. పిఠాపురం తన స్వస్థలమని.. తాను ఇక్కడే ఉంటానన్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అందరి కష్టాలు వింటానని మాటిచ్చారు.

మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా..

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)/ పిఠాపురం/యు.కొత్తపల్లి: మండుటెండలోను ఆప్యాయ పలకరింపులు.. దారిపొడవునా అభివాదాలు.. రైతులతో ముచ్చట్లు.. గ్రామస్తులతో మాటామంతీలు..మహిళలతో సరదా స్టెప్పులు.. విద్యార్థులతో సెల్ఫీలు.. కలవడానికి వేచిచూస్తున్న ప్రతి ఒక్కరిని చూసి చిరునవ్వులు.. కారు ఆపి యోగక్షేమాల ఆరాలు.. కష్టాల్లో ఉన్నామని కలవడానికి వచ్చిన దివ్యాంగులకు ధైర్యవచనాలు.. ఇలా జనసేనాని జనం బాటపట్టారు. మీ చెంతకే వస్తున్నానంటూ సామాన్య నాయకుడి మాదిరి వెళ్లి కలిశారు.. దీంతో జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పవన్ కల్యాణ్ నాలుగో రోజు పర్యటన సూపర్ హిట్ అయింది. ఆరున్నర గంటలపాటు సుమారు 30 కిలోమీటర్ల మేర మంగళవారం పవన్ నిర్వహించిన భారీ రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులు పట్టారు.. పూలవాన కురిపించారు. వీరందరికీ పవన్ అభివాదం చేస్తూ నిర్విరామంగా రోడ్డుషో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రోడ్‌షో సాయంత్రం 4.30 గంటలకు ముగిసింది. గోకులం గ్రాండ్ హోటల్‌లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కూటమి పార్టీల నాయకులు, నియోజకవర్గ నేతలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గొల్లప్రోలు హెలిప్యాడ్ నుంచి మంగళవారం రాత్రి పవన్ రోడ్డుమార్గాన రాజమహేంద్రవరం విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి అమరావతికి బయలుదేరారు. మరోపక్క మంగళవారంతో పవన్ నాలుగురోజుల పిఠాపురం పర్యటన ముగిసింది. తిరిగి 8న రానున్నారు.

- పిఠాపురంలో పవన్‌కు బ్రహ్మరథం
- 30 కి.మీ. మేర మండుటెండలో రోడ్‌షో
- ఆరున్నర గంటలపాటు ఏకధాటిగా..
- దారిపొడవునా నీరాజనం
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు..
- కొత్తపల్లిలో సమావేశం అడ్డగింత
- నులకమంచంపై కూర్చుని మాటామంతీ
- మూలపేటలో సరదాగా స్టెప్పులు
- పెరిగిన పోలీసు బందోబస్తు
- ముగిసిన జనసేనాని పర్యటన.. మళ్లీ 8న రాక



మీ బాగు కోసమే వస్తున్నా : రైతుతో పవన్ మాటామంతీ



వే..ఆటోవాన్ని : ఆటో డ్రైవర్‌తో పవన్



ఏమ్మా.. నేను మీ తమ్ముడిని.. నేలపై కూర్చుని పలకరింపు



పట్టలేని ఆనందం.. పవన్ పలకరింపుతో పులకింత

వెల్లువెత్తిన.. అభిమాన పవనాలు

పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పవన్ తొలిసారిగా ఆరున్నర గంటలపాటు ఏకబిగిన 30 కిలోమీటర్ల మేర రోడ్డుషో నిర్వహించారు. మండుటెండలో సైతం ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. కిలోమీటర్ల కొద్దీ ప్రజలు బారులు తీరారు. తమ అభిమాన నేతను చూసేందుకు గంటల తరబడి ఎదురుచూశారు. హైదరాబాదు నుంచి గొల్లప్రోలులోని హెలీపాడ్‌లో ఉదయం 9.50 గంటలకు దిగిన పవన్‌కల్యాణ్ నేరుగా పిఠాపురం పట్టణం చేరుకుని పశువుల సంత నుంచి రోడ్ షో ప్రారంభించారు. అగ్రహారం, ఆర్టీసీ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్డు మీదుగా ఆంధ్రా బాప్టిస్టు సెంటినరీ చర్చికి చేరుకుని అక్కడ ప్రార్థనలు చేశారు. బైబిల్ సూక్తులు అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. తన భార్య క్రిస్టియన్ అని గుర్తుచేశారు. చర్చిలో ఒక మహిళ తన కష్టాలను పవన్‌కల్యాణ్‌కు విన్నవించింది. ఆమెకు అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు. కొందరు అభిమానులు పవన్‌కు టీగ్లాస్ సెట్ బహుమతిగా అందించారు. అక్కడ నుంచి బయలుదేరి మాధవపురం, ఉప్పరగూడెం, నాగులాపల్లి గ్రామాల మీదుగా పవన్ మధ్యాహ్నం 12 గంటలకు పొన్నాడ చేరుకున్నారు. పొన్నాడ వీధుల్లో నడుచుకుంటూ బషీర్‌బీబీ ఔలియా(బంగారుపాప) దర్గాకు చేరుకున్నారు. మార్గ మధ్యలో కొబ్బరిబొండాలు అమ్మే వ్యక్తితో మాట్లాడారు. పొన్నాడలో ఓ ఇంటి వద్ద నులకమంచంపై కూర్చుని ముచ్చటించారు. అక్కడే నాగులాపల్లికి చెందిన కొత్త జంట పెళ్లి వస్త్రాల్లోనే పవన్ వద్దకు వచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బషీర్‌బీబీ దర్గాలో ప్రార్థనలు చేశారు. చాదర్ వస్త్రాలు సమర్పించారు. అనంతరం మూలపేట జంక్షన్, బీచ్‌రోడ్డు, అమీనాబాదు, ఉప్పాడ గ్రామాల మీదుగా కొత్తపల్లి చేరుకున్నారు. దారి పొడవునా ప్రజలు అపూర్వ రీతిన స్వాగతం పలికారు. వారందరికి కారు ఓపెన్‌టాపు నుంచి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. పలుచోట్ల కారుని ఆపి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వాకతిప్ప, యండపల్లి జంక్షన్ల మీదుగా కొండెవరం చేరుకున్నారు. అక్కడ ప్రజలు భారీగా తరలిరావడంతో కారు దిగి గ్రామంలో నడిచారు. మహిళలతో స్టెప్పులు వేశారు. చిన్నారులు పవన్‌ను అలింగనం చేసుకున్నారు. నవఖండ్రవాడ మీదుగా పిఠాపురంలోని డ్రైవర్స్‌కాలనీకి చేరుకున్నారు. అక్కడ పలుచోట్ల కారు ఆపి కిందకు దిగి వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడారు. మండుటెండలో తిరుగుతున్న పవన్‌కు రైతులు కొబ్బరిబొండాలు అందించారు. ఉప్పాడ రైల్వేగేటు, బంగారమ్మరావిచెట్టు సెంటర్, సినిమా సెంటర్, పాతబస్టాండు, అంబేడ్కర్ సెంటర్, ప్రభుత్వాసుపత్రి సెంటర్, పోలీస్‌స్టేషన్, పాదగయ సెంటర్, జగ్గయ్యచెరువు కాలనీ మీదుగా కుమారపురం చేరుకున్నారు. గ్రామంలో రోడ్ షో నిర్వహించి తాను బస చేసే గోకులం గ్రాండ్‌కు చేరారు. తన సొంత నియోజకవర్గం పిఠాపురం నుంచే గత నెల 30న పవన్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి మంగళవారం ముగించారు. పవన్ తొలివిడత నాలుగు రోజుల పర్యటనతో జనసేనతోపాటు టీడీపీ, బీజేపీ వర్గాల్లో జోష్ నెలకొంది.



పవన్ వెంట : పవన్‌తో నాగబాబు, సుజనా చౌదరి, వర్మ, గిరీష్, కామినేని శ్రీనివాస్, చినరాజప్ప తదితరులు



ఆనంద కల్యాణం : పిఠాపురంలో నూతన జంటకు శుభాకాంక్షలు చెబుతున్న పవన్

పెరిగిన బందోబస్తు..

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం నాటి పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల ముసుగులో కొందరు కిరాయి మూకలు వచ్చి సన్నని బ్లేడుతో తనను, తన సెక్యూరిటీని కోస్తున్నారని, ప్రత్యర్థి పార్టీ పన్నాగాలు తెలుసుకదా అంటూ సోమవారం జరిగిన సమావేశంలో పవన్ సంచలన వాఖ్యలు చేశారు, ఈ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇద్దరు డీఎస్పీలతోపాటు పలువురు సీఐలు, ఎస్ఐలను బందోబస్తు నిమిత్తం వినియోగించారు.

14 అంశాలతో..పిఠాపురం మేనిఫెస్టో..

పిఠాపురం, ఏప్రిల్ 2: పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారం నిమిత్తం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ రూపొందించిన కరపత్రాలను జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆవిష్కరించారు. పిఠాపురం మండలం కుమారపురంలోని గోకులం గ్రాండ్‌లో మంగళవారం రాత్రి పవన్ చేబ్రోలు బహిరంగసభలో పిఠాపురం అభివృద్ధికి ప్రకటించిన 14 అంశాల మేనిఫెస్టో, వర్మ ఇస్తున్న హామీలతో రూపొందించిన కరపత్రం ఆవిష్కరించారు. ఇదే కరపత్రంలో తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి, 18 సంవత్సరాల్లో చేసిన సేవా కార్యక్రమాలను వర్మ పొందుపరిచారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ పిఠాపురాన్ని స్వస్థలంగా చేసుకుని, ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. బుధవారం నుంచే ఇంటింటి ప్రచారం ప్రారంభిస్తామని.. ప్రతి ఓటరుకు కరపత్రాన్ని అందిస్తామని వర్మ తెలిపారు.



ఇదీ నా విజన్ : పిఠాపురంలో కరపత్రాలను విడుదల చేస్తున్న పవన్‌కల్యాణ్, వర్మ

పెన్షన్.. టెన్షనెందుకు? 6

- ఉందిగా సచివాలయ వ్యవస్థ
- నేడు పింఛన్ల పంపిణీ డొటే

బడులు ఒంటిపూట మాత్రమే నిర్వహించాలి : డీఈవో

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఒంటిపూట మాత్రమే నిర్వహించాలని జిల్లా పాఠశాల విద్యాధికారి వాసుదేవరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తాగునీరు సమృద్ధిగా ఉండేట్లు చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో రెండు పూటలా తరగతులు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనిపై విచారణ చేసి చర్యలు చేపడతామన్నారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో ఒంటిపూట మాత్రమే నిర్వహించాలని సూచించారు.

ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులెదురైతే డయల్ 1967

కాపవరంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్

కొవ్వూరు, ఏప్రిల్ 2 : ధాన్యం విక్రయించడంలో ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదుచేయాలని, ఆర్‌బీకేల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. కొవ్వూరు మండలం కాపవరం ఆర్‌బీకేలో 2023-24 రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలో మొట్టమొదటిగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కె. మాధవీలత, జేసీ ఎన్.తేజ్‌భరత్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి 229 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. 2023 - 24 రబీకి సంబంధించి ధాన్యం మద్దతు ధర 75 కేజీలకు రూ.1637లు, క్వింటాకు ధర రూ.2183లు పొందవచ్చునన్నారు. గోనె సంచులు జిల్లాలోని అన్ని ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం విక్రయించడంలో ఎటువంటి ఇబ్బం దులెదురైనా కొవ్వూరు, రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయాలు,జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబరు 1967, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబరు 8309487151కు ఫిర్యాదు చేయాలన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామన్నారు. జేసీ ఎన్. తేజ్‌భరత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రథమంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో ప్రారంభించామన్నారు. రబీకి సంబంధించి మంగళవారం 6 మండలాల్లో, ఏప్రిల్ 5వ తేదీన 6 మండలాల్లో, మిగిలిన మండలాల్లో 9వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమలో కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సివిల్ సప్లయిస్ డీఎం టి.రాధిక, డీఎస్‌వో పి.విజయభాస్కర్, జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాముల నాయుడు, డివిజనల్ సహకార అధికారి వి.కృష్ణ కాంత్, డివిజనల్ వ్యవసాయాధికారి పి.చంద్రశేఖర్, తహశీల్దార్ కె.మస్తాన్, ఏవో ఎ.గంగధర్ పాల్గొన్నారు.



కొవ్వూరు మండలం కాపవరం ఆర్‌బీకేలో తేమశాతం కొలిచే యంత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఓటు నమోదుకు 14 వరకూ అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2 : జిల్లాలో 2024 ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్ళు నిండి యువత ఈ నెల 14 వ తేదీలోపు ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే.మాధవీలత తెలిపారు. ఓటరు ఫారం 6 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. 18 ఏళ్ళు నిండిని యువత స్వచ్ఛందంగా ముందకు వచ్చి ఆన్‌లైన్‌లో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వచ్చిన అధికారులు ఫారం 8 ద్వారా తమ ఓటు హక్కును బదిలీ చేసుకోవడం లేదా చిరునామా మార్పునకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 14వ తేదీలోగా ఈసీఐ వెబ్‌సైట్ లేదా, ఓటరు హెల్ప్ లైన్‌లో దరఖాస్తుకు ఇదే చివరి అవకాశమని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌పై కలెక్టరేట్‌లో అత్యవసర సేవలు అందించే అధికారులతో సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ పొందడానికి ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన సమగ్రసమాచారాన్ని నోడల్ అధికారి , జిల్లా హౌసింగ్ అధికారి ముత్యాల శ్రీనివాస్ ద్వారా నేరుగా పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో జి . నరసింహులు, హౌసింగ్ పీడీ ఎం.శ్రీనివాస్, డీసీవో ఆర్ శ్రీనివాస్ నాయుడు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో భార్య ఆత్మహత్య..

ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌కి ఏడేళ్ల జైలు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపుల కేసులో ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌తో సహా నలుగురికి కోర్టు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళానికి చెందిన శ్రీదంతా లక్ష్మీ లావణ్య(27)కు రైల్వే భద్రత దళం(ఆర్పీఎఫ్)లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గుజ్జల రవితో 2019 ఫిబ్రవరి 10న వివాహమైంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో రవి విధులు నిర్వర్తిస్తూ రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉండేవారు. లావణ్యను రవితో పాటు కానిస్టేబుల్ తల్లిదండ్రులు గుజ్జల రాములు, గుజ్జల రమణమ్మ,బంధువులు బొమ్మిడి సుందరమ్మ, తుంగాన జయలక్ష్మి అధిక కట్నం తీసుకురావాలని వేధించి శ్రీకాకుళంలోని పుట్టింటికి పంపించేవారు కాదు. సోదరి పెళ్లి చూపులకు కూడా ఆమెను వెళ్లనీయకపోవడంతో మనస్తాపం చెంది 2021 సెప్టెంబరు 11న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది.లావణ్య తండ్రి ఫిర్యాదుతో అప్పటి టూటౌన్ ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి చార్జిషీటు వేశారు. ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో రవికి ఏడేళ్ళు, మిగతా నలుగురికి మూడేళ్ల చొప్పున శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది.

పెన్షన్లకు టెన్షనెందుకు

ఉందిగా సచివాలయ వ్యవస్థ



వైసీపీ నేతలు వలంటీర్లను తమ స్వప్రయోజనాలకు వినియోగించడంతో అందిన ఫిర్యాదుల మేరకు ఎన్నికల కమిషన్ వారిని పలు విధుల నుంచి తొలగించింది. ఈ నెల వారు పింఛన్లు ఇవ్వడానికి అవకాశం లేదు. దీంతో పింఛన్ల పంపిణీపై లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితికి పరోక్షంగా, ప్రత్యక్షంగా జగన్ ప్రభుత్వమే కారణమనడంలో సందేహం లేదు. అయితే సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయించే వెసులుబాటు ఉండడంతో ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు. ఐదేళ్లుగా వలంటీర్లను ఇళ్లకు పంపించి పింఛన్లు బట్వాడా చేశారు. ఇప్పుడు ఎన్నికల సంఘం ఆదేశాలతో వాళ్లు పింఛన్లు ఇవ్వడానికి వీల్లేదు. దీంతో సచివాలయ సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు.

- ఇంటింటికీ పింఛను పంపిణీ సులువే
- జిల్లాల్లో భారీ సంఖ్యలో సచివాలయ ఉద్యోగులు
- వారు తలుచుకుంటే నాలుగైదు రోజుల్లో పని పూర్తి
- అధికారులు ఆదేశాలివ్వడమే తరువాయి
- 6వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ!
- నేడు పింఛన్ల పంపిణీ డౌటే..
- బ్యాంకులకు చేరని డబ్బు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి):

తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి, బిక్కవోలు, చాగల్లు, దేవరపల్లి, గోకవరం, గోపాలపురం, కడియం, కోరుకొండ, కొవ్వూరు అర్బన్, రూరల్, నల్లజర్ల, నిడదవోలు అర్బన్, రూరల్, పెరవలి, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, రాజానగరం, రంగంపేట, సీతానగరం, తాళ్లపూడి, ఉండ్రాజవరం మండలాల్లో అభయహస్తం 5809, అమరావతి ల్యాండ్‌లెస్ పూర్ 3, సీకేడీయూ ప్రభుత్వ 186, ప్రైవేటు 261, డప్పు కళాకారులు 749, దివ్యాంగ 33194, డీఎంహెచ్‌వో సంబంధిత 1831, ఫిషర్‌మెన్ 1932, ఓఏపీ 121658, కళాకారులకు 154, సైనిక సంక్షేమ 18, ఒంటరి మహిళ 9149, కల్లుగీత కార్మికులు 2488, చర్మకారులు 858, ట్రాన్స్‌జెండర్లు 61, నేతకారులు 1338, వితంతు 65041 కలిపి మొత్తం 2,44,730 మంది పింఛను లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలోని 512 సచివాలయాల్లో 4944 మంది ఉద్యోగులు ఉన్నారు. మొత్తం పింఛన్లను సచివాలయ సిబ్బందికి విభజిస్తే ఒక్కొక్కరు రోజుకు సరాసరి 80 పింఛన్లు పంపిణీ చేయాల్సి వస్తుంది. ఈ నెల 3(నేడు) నుంచి 8వ తేదీ వరకూ పింఛన్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆరు రోజుల్లో 3వ తేదీన బ్యాంకుల నుంచి సచివాలయ సిబ్బంది డబ్బులు డ్రా చేయడం, ట్యాబ్‌లలో యాప్ తదితర ప్రక్రియ చూసుకున్నా.. 4 నుంచి 8 వరకూ ఐదు రోజుల్లో పింఛన్లు బట్వాడా చేయాల్సి ఉంటుంది. రోజుకు ఒక్కొక్కరు సరాసరి 20 పంపిణీ చేసినా ఐదు రోజుల్లో పూర్తవుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వలంటీర్లు లేకపోయినా పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు.

వలంటీర్లను వంచించి..

దేశంలో ఎక్కడా లేని విధంగా స్వలబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం యువత జీవితాలతో ఆటలాడుకొంది. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. వలంటీరు వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చింది. ఎప్పటికైనా జీవితాలు బాగుంటాయనే ఉద్దేశంతో పీజీలు చదివిన వాళ్లు కూడా నెలకు కేవలం రూ.5 వేలు ఇచ్చే ఉద్యోగానికి తలొగ్గక తప్పలేదు. తీరా ఉద్యోగంలో చేరిన తర్వాత స్పష్టమైన విధులు(జాబ్ చార్టు) లేకుండా ఇష్టానుసారం ఊడిగం చేయించుకున్నారు. చివరికి వైసీపీ సభలకు జనాలను తరలించే బాధ్యత కూడా వారికే అప్పజెప్పారు. వలంటీరు అంటే సేవకులని, వారిది ఉద్యోగం కాదని చాలా సందర్భాల్లో వైసీపీ నాయకులు చెప్పుకొచ్చారు. జగన్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తమ సైన్యమంటూ జగన్ ఊదరగొట్టారు. చివరికి ఎన్నికల సంఘం ఆదేశాలతో వారిని పింఛన్ల పంపిణీకి సైతం పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ముందు నుంచీ అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికారుల నుంచి ఒత్తిడి భరిస్తూ ఉద్యోగాలను(సేవ)ను నెట్టుకొచ్చారు. కానీ అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయి. వెనుదిరిగి చూస్తే వలంటీరు పేరుతో యువత చేసిన ఊడిగం తప్ప.. వారికి జరిగిన మేలు మాత్రం కానరాని పరిస్థితి ఉంది. ఇప్పటికీ వాళ్లను ఏదో విధంగా మాటలతో మభ్యపెడుతుండడం గమనార్హం.



జిల్లాలోని 2.44 లక్షల మంది లబ్ధిదారుల్లో సుమారు 5 వేల మందికి ఇంటికి వెళ్లి అందజేయాల్సిన పరిస్థితి ఉంది. మిగతా వారికి ఖాతాల్లో నేరుగా రైతుబంధు మాదిరిగా పింఛను సొమ్ము జమచేసినా

నేరుగా డబ్బులు జమ చేస్తే..

ఇబ్బందులను అధిగమించవచ్చు. కానీ జగన్ ప్రభుత్వం స్వీయ లబ్ధి కోసం వలంటీరు వ్యవస్థను సృష్టించి ఇంటికి పింఛను పంపిణీ మాటున వైసీపీ పార్టీ ప్రచారం చేయించుకొంది. నెలకు కేవలం రూ.5 వేలు చేతిలో పెట్టి ఐదేళ్ల పాటు వారి జీవితాలతో ఆడుకొంది. తాము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేసినా అధికార దండంతో నిరసన గళాన్ని నొక్కేసింది. గత ప్రభుత్వంలో ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత కూడా పింఛను పంపిణీ సాఫీగా సాగేది. ఎప్పటి మాదిరిగానే ఆయా వార్డులకు, గ్రామాలకు కేటాయించిన ఉద్యోగులు వెళ్లి పింఛను అందజేసేవారు. ఈ విధానానికి టీడీపీ ఎలాంటి స్వీయ లబ్ధిని ఆపాదించని కారణంగా ఇబ్బందులు ఉండేవికావు. గతంలో ఎన్నడూ ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత కూడా ఇప్పటి మాదిరిగా సమస్య ఉత్పన్నం కాలేదు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వలంటీరు పేరుతో యువతకు భద్రమైన ఉద్యోగం లేకుండా చేసింది. ప్రస్తుతం వారి విషయంలో జరుగుతున్న పరిణామాలు ఇదే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.

రాజమహేంద్రవరం,ఏప్రిల్2 (ఆంధ్రజ్యోతి) : పింఛన్‌దార్లతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోంది. వలంటీర్లను దూరం పెట్టడంవల్ల ఇబ్బంది కలిగిందని చెబుతున్న ప్రభుత్వం

నేడు పింఛన్లు డౌటే

మంగళవారం కూడా జిల్లాలకు పింఛన్ల సొమ్ము పంపలేదు. బుధవారం జమయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ బుధవారం డబ్బు వచ్చినా బ్యాంక్‌లు 10 గంటలకు తెరచి లావాదేవీలు ఆరంభించేసరికి కనీసం 11 గంటలు అవుతుంది. వాటిని అన్ని సచివాలయాలకు చెందిన నిర్దేశిత ఉద్యోగులు వెళ్లి డ్రా చేసుకుని రావాలి. ప్రతి ఊరిలోనూ బ్యాంకులు ఉండవు. ఈ నేపథ్యంలో బ్యాంకుల్లో డబ్బు జమ అయినా, డ్రా చేయడానికి సమయం పడుతుంది. దీంతో బుధవారం కూడా పింఛన్లు పంపిణీ చేసే అవకాశాలు తక్కువ.

6వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ: కలెక్టర్

ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకూ పింఛన్లు పంపిణీ చేయనున్నట్టు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. మంగళవారం జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు, బ్యాంకర్లతో ఆమె తన చాంబర్ నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదట 8వ తేదీ వరకూ పంపిణీ అని చెప్పారు. దీనిని 6వ తేదీకి కుదించారు. విభిన్న దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారు, వీల్ చైర్లకు పరిమితమైన వారు, యుద్ధవీరుల వృద్ధ వితంతువులకు బుధవారం ఉదయం 11 గంటల నుంచే ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన వారికి గ్రామ, వార్డు సచివాలయాలలో పంపిణీ చేస్తారన్నారు. 6వ తేదీ వరకూ సచివాలయ ఉద్యోగులు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ విధుల్లో ఉండాలన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని టెన్త్ విద్యార్థి దుర్మరణం



కరప, ఏప్రిల్ 2: కరప మండలం పెదకొత్తూరు ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఢీకొని పదో తరగతి విద్యార్థి మృతి చెందాడు. కరప ఎస్‌ఐ టి.రామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. రామచంద్రపురం మండలం ఓదూరు గ్రామానికి చెందిన బుంగా తనీష్ (15) కరప మండలం వేములవాడలో ఉంటున్న స్నేహితుడిని కలిసేందుకు మోటార్‌సైకిల్‌పై బయలుదేరాడు. పెదకొత్తూరు జానకీరామ రైస్‌మిల్లు వద్దకు వచ్చేసరికి కాకినాడ నుంచి రామచంద్రపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన తనీష్‌ను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. తనీష్ తండ్రి బుంగా రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

బుల్లెట్‌కు నిప్పుపెట్టిన దుండగులు



కరప, ఏప్రిల్ 2: మండల కేంద్రం కరపలో సోమవారం అర్ధరాత్రి ఇద్దరు దుండగులు బుల్లెట్‌కు నిప్పు పెట్టి పరారయ్యారు. కరప పోలీసులు, బాధితుడు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కరపకు చెందిన సానా వీరబాబు బిర్యానీ పాయింట్ పెట్టుకుని జీవనోపాధి పొందుతున్నాడు. సోమవారం రాత్రి వ్యాపారం ముగించుకుని హైస్కూల్ ఎదురుగా తాను ఉంటున్న ఇంటి సందులో బుల్లెట్ పెట్టి లోపలికి వెళ్లిపోయాడు. మంగళవారం ఉదయం లేచి చూసేసరికి బుల్లెట్ కాలిపోయిన స్థితిలో కనిపించింది. దీనిపై కరప పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. సమీపంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా ఇద్దరు గుర్తుతెలియని దుండగులు పక్కనే ఉన్న పుల్లల దుకాణంలోకి వెళ్లి సందులో ఉన్న బండిని పెట్రోల్ పోసి అంటించినట్టు కనిపించింది. తనకు ముగ్గురు వ్యక్తులపై అనుమానం ఉందని, వారే కక్షపూరితంగా ఈ పని చేసి ఉండవచ్చని బాధితుడు పోలీసులకు తెలిపాడు. గత ఫిబ్రవరి 22వ తేదీ రాత్రి ఇంటి సందు బయట పెట్టిన బుల్లెట్ బండిని అపహరించుకుపోయారని, దీనిపై అప్పట్లోనే కరప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపాడు. రెండు వారాల క్రితం రూ.1.40 లక్షలతో మరో బుల్లెట్ బండిని కొనుగోలు చేయగా దుండగులు పెట్రోల్ పోసి తగలబెట్టారని బాధితుడు వీరబాబు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఏఎస్‌ఐ సూరిబాబు తెలిపారు.

అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..



మారోతి గణేశ్వరరావు (జగ్గంపేట)



ఎస్‌వీవీ సత్యనారాయణ (ప్రత్తిపాడు)

కాకినాడ పార్లమెంట్ పరిధిలో..

కాకినాడ సిటీ, ఏప్రిల్ 2 : రానున్న ఎన్నికలలో కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) ప్రకటించింది. తుని అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గేలం శ్రీనివాసరావు, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా డీసీసీ ఉపాధ్యక్షుడు ఎస్‌వీవీ సత్యనారాయణ, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బ్లాక్-టు ప్రెసిడెంట్ మాదేపల్లి సత్యానందరావు, కాకినాడ రూరల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పిల్లి సత్య లక్ష్మి, పెద్దాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పీసీసీ మెంబర్ తుమ్మల దొరబాబు, కాకినాడ సిటీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యరిగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు చెక్క నూకరాజు, జగ్గంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పీసీసీ అధికార ప్రతినిధి మారోతి వీవీ గణేశ్వరరావును ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ప్రకటించిన అభ్యర్థుల జాబితాను స్వాగతిస్తున్నామన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు సారథ్యంలో పార్టీ విజయానికి జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు ఎవరని చూడకుండా పార్టీ గుర్తు హస్తాన్ని చూసి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో పథకాలను వివరించాలన్నారు. జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. వైసీపీ, టీడీపీ కూటమికి దీటుగా జిల్లాలో విస్తృత ప్రచారం చేపట్టాలని పాండురంగారావు పిలుపునిచ్చారు.

రాజమహేంద్రవరం పరిధిలో..



బోడా వెంకట్



బాలేపల్లి మురళీ

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ఖరారు చేశారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ రాష్ట్ర వ్యాప్తంగా 114 మంది అభ్యర్థుల పేర్లు మంగళవారం ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం సిటీ నుంచి బోడా వెంకట్, రూరల్ నుంచి బాలేపల్లి మురళీధర్, అనపర్తి నుంచి డాక్టర్ యల్లా శ్రీనివాసరావు, రాజానగరం నుంచి ముంద్రు వెంకట శ్రీనివాస్, కొవ్వూరు నుంచి అరిగెల అరుణకుమారి, నిడదవోలు నుంచి పెద్దిరెడ్డి సుబ్బారావు పేర్లను ఏఐసీసీ ప్రకటించింది.

అమలాపురం పార్లమెంట్ పరిధిలో..



అయితాబత్తుల సుభాషిణి



సరెళ్ల ప్రసన్నకుమార్



కామన ప్రభాకరరావు

అమలాపురం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆరు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను ఇడుపులపాయలో మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విడుదల చేశారు. మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిత్వం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న కామన ప్రభాకరరావుకు దక్కింది. రామచంద్రపురం నుంచి కోట శ్రీనివాసరావు, ముమ్మిడివరం నుంచి పాలెపు ధర్మారావు, కొత్తపేట నుంచి రౌతు ఈశ్వరరావు, రాజోలు నుంచి సరెళ్ల ప్రసన్నకుమార్, అమలాపురం నియోజకవర్గం నుంచి అయితాబత్తుల సుభాషిణిలను ఖరారు చేశారు. అమలాపురం లోక్‌సభ, పి.గన్నవరం అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలి..



పాలెపు ధర్మారావు



రౌతు ఈశ్వరరావు



కోట శ్రీనివాసరావు

ధ్వజస్తంభం నుంచి వెండి తొలగింపు పనులు ప్రారంభం



అధికారుల సమక్షంలో వెండిని తూకం వేస్తున్న దృశ్యం

అన్నవరం, ఏప్రిల్ 2: కోరిన కోర్కెలు తీర్చే కలియుగదైవం సత్యదేవుడి సన్నిధి స్వర్ణమయం కావడానికి అడుగులు వడివడిగా పడుతున్నాయి. ముందుగా స్వామివారి ధ్వజస్తంభానికి దాత సహాయంతో బంగారు తాపడం చేస్తున్న సంగతి విదితమే. దీనిలో భాగంగా శిథిలావస్థకు చేరిన వెండి ధ్వజ స్తంభం నుంచి వెండి ఒలిచే కార్యక్రమం మంగళవారం ఈవో రామచంద్రమోహన్, దేవదాయ శాఖ జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి భవాని పర్యవేక్షణలో కమిటీ సభ్యులు డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, ఏఈవో ఎల్.శ్రీనివాస్, సూపరింటెండెంట్ అనకాపల్లి ప్రసాద్ చేపట్టారు. నెల్లూరుకు చెందిన దాత సుమారు రూ.4 కోట్ల వ్యయంతో 64 అడుగుల నార వేప కర్రపై రాగిరేకుపై బంగారు తాపడం చేయించనున్నారు. దీనికి సంబంధించి ఈనెల 18 నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి 22వ తేదీన బంగారు ధ్వజస్తంభం ప్రతిష్ఠించనున్నారు. అత్యంత వేడుకగా ఈ కార్యక్రమాలు జరపాలని ఈవో రామచంద్రమోహన్ నిర్ణయించారు. మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు వెండి ఒలిచే కార్యక్రమం కొనసాగించారు. దీనిని దేవదాయ కమిషనర్ అనుమతితో మింట్‌కు తరలించి వెండి కడ్డీలుగా మార్చాలని ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే దేవస్థానంలో సుమారు 1100 కేజీల వెండిని కడ్డీలుగా మార్చి భద్రపరిచారు. ఆలయ గోపురం స్వర్ణమయం చేసేందుకు అనుమతులు అతి త్వరలోనే రానున్నాయి. దీనికి సంబంధించి సోమవారం రత్నగిరికి విచ్చేసిన దేవదాయ కమిషనర్ సత్యనారాయణ సానుకూలత వ్యక్తం చేశారు. ఇప్పటికే దేవదాయ శాఖ స్థపతి ఆలయ గోపురాన్ని పరిశీలించి సుమారు 11.500 కేజీల బంగారం పడుతుందని ప్రాథమికంగా అంచనా వేయగా సుమారు రూ.7కోట్లు వ్యయం అవుతుందన్నారు. దేవదాయ కమిషనర్ అనుమతులు వచ్చిన వెంటనే దాతల సహకారంతో గోపురం స్వర్ణమయం పనులు ప్రారంభించనున్నారు.

కలెక్టర్‌ను కలిసిన అన్నవరం ఈవో



కలెక్టర్ నివాస్‌కు ప్రసాదం అందిస్తున్న ఈవో

కాకినాడ కలెక్టరేట్/ అన్నవరం, ఏప్రిల్ 2: కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నివాస్‌ను అన్నవరం దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈనెల 22న జరిగే బంగారు ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు ఆయనను ఆహ్వానించారు. వచ్చే నెల 18 నుంచి 24 వరకు సత్యదేవుడి వార్షిక కల్యాణోత్సవాలు, 19న స్వామివారి దివ్య కల్యాణం జరగనుందని వివరించారు. ఈ సందర్భంగా ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం దేవస్థానం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు. పీఆర్వో కృష్ణారావు, డిప్యూటీ ఇంజనీర్ రాంబాబు, బీఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

అవయవదానం



రాజు

మండపేట, ఏప్రిల్ 2: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం మారేడుబాక గ్రామానికి చెందిన కౌలు రైతు కాదా రాజు(38) మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులు అవయవదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. రాజు మార్చి 28న సైకిల్‌పై నుంచి పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు తీవ్ర గాయం కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యుల సూచనతో రాజమహేంద్రవరం అక్కడ నుంచి విశాఖపట్నంలో ఉన్న కిమ్స్ ఆసుపత్రికి రాజును తరలించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు రాజుకు తలకు తగిలిన బలమైన గాయం వల్ల బ్రెయిన్ డెడ్ అయిందని ధ్రువీకరించారు. అతను బతకడం కష్టమని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో రాజు శరీరంలో అవయవాలను కుటుంబసభ్యులు ఆస్పత్రిలో ఉన్న ఆవయవదాన్ ట్రస్టుకు మంగళవారం దానం చేశారు. రాజుకు భార్య మణి, కుమార్తె భార్గవ్ ప్రవీణ, కుమారుడు అవినాష్ ఉన్నారు. మరణానంతరం రాజు పది మందికి తన అవయవాలను దానం చేసి జీవితాన్ని సార్థకం చేసుకున్నాడు. రాజు మృతదేహాన్ని స్వగ్రామం మారేడుబాకకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

అన్నవరం, ఏప్రిల్ 2: అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఒకదాత రూ 1,01,116 విరాళంగా సమర్పించారు. విశాఖపట్నానికి చెందిన వై.సాయి జగన్నాథ్ ఈ మొత్తాన్ని ఆలయ పీఆర్వో కృష్ణారావుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆయన అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు.

11న లోక్ అదాలత్

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రాపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో ఈ నెల 11న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ గంధం సునీత మంగళవారం తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఆయా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



తుని రూరల్, ఏప్రిల్2: తుని రైల్వేస్టేషన్‌లో 1వ నెంబరు ప్లాట్‌ఫాం మొదలు కొండవారిపేట తూము దగ్గరలో పట్టాలు దాటే క్రమంలో అన్నవరం వైపు వెళ్లే గుర్తు తెలియని రైలు ఢీకొట్టడంతో 30 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. శరీరంపై టీ షర్ట్, మిలట్రీ గ్రీన్ జీన్ ఫ్యాంట్ ఉంది. చేతిపై ఓం అనే పచ్చబొట్టు ఉంది. బంధువులు గుర్తిస్తే తుని రైల్వే పోలీసులను సంప్రదించాలని రైల్వే ఎస్‌ఐ షేక్ అబ్దుల్ మారుఫ్ తెలిపారు.

యాజమాన్యం నిర్లక్ష్యం

ప్రాణాపాయ స్థితిలో గురుకుల పాఠశాల విద్యార్థి

కరప, ఏప్రిల్ 2: గురుకుల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఒక విద్యార్థి ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రం కరపలో మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల లో యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామానికి చెందిన పెర్ల జాన్‌బాబు 9వ తరగతి చదువుతున్నాడు. గత మార్చి 30వ తేదీన పాఠశాల ప్రాంగణంలో ఆడుకుంటూ ఉండగా అనుకోకుండా రెండు అంగుళాల ఇనుప ముక్కను మింగేశాడు. జాన్‌బాబు కడుపులోకి వెళ్లిన ఆ ఇనుప ముక్క క్రమేపి పెద్దపేగులోకి వెళ్లి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఇంత జరిగినా పాఠశాల ప్రిన్సిపాల్ గోప్యత పాటించి సదరు విద్యార్థిని ఆసుపత్రిలో చేర్పి మంగళవారం ఆపరేషన్ చేయించారు. ప్రస్తుతం ఆ విద్యార్థి కోలుకుంటున్నట్లుగా తెలిసింది. అయితే జరిగిన ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు పెర్ల తాతారావు, సత్యవేణిలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగిన నాలుగు రోజులైనా ప్రిన్సిపాల్ తమకు తెలపకుండా గోప్యత పాటించడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై తక్షణం విచారణ జరిపి సదరు ప్రిన్సిపాల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత తల్లిదండ్రులు కోరుతున్నారు.

బెల్టు షాపులపై దాడి

ఒకరిపై కేసు నమోదు

వై.రామవరం,ఏప్రిల్ 2: అల్లూరి జిల్లా వై.రామవరం మండలంలో మద్యం బెల్టు షాపులపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) కొరడా ఝళిపించింది. ఈ నెల 1న ఆంధ్రజ్యోతిలో బెల్టుపై బేఖాతర్ శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు చవిటిదిబ్బలు ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి తరలిస్తున్న అక్రమ మద్యం సీసాలపై నిఘా పెట్టారు. పలు బెల్టుషాపులపై దాడులు జరిపి మంగళవారం ఒకరిపై కేసు నమోదు చేశారు. రంపచోడవరం ఎస్ఈబీ సీఐ ఎన్.ఇంద్రజిత్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఈబీ జిల్లా సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసరావు(పాడేరు) ఆదేశాలతో అసిస్టెంట్ సూపరింటెండెంట్ పి.నాగరాహుల్ ఆధ్వర్యంలో ఎస్ఐ అబ్దుల్ అలీతో కలిసి దాడులు జరిపామన్నారు. మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఏజెన్సీ సమాచారం

నాణ్యతాలోపంతో పనులు

హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణంలో అవకతవకలు?


సెంట్రింగ్ కూలిన దృశ్యం

రాజవొమ్మంగి ఏప్రిల్ 4: ఎంపీడీవో కార్యాలయం సమీపంలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మంగళవారం హెల్త్ క్లినిక్ భవనానికి స్లాబ్ వేస్తుండగా భవనానికి ఓ వైపున సెంట్రింగ్ ఊడిపడిపోవడం గ్రామస్థుల ఆరోపణలకు బలాన్ని చేకూర్చింది. 2020 సంవత్సరంలో ప్రభుత్వ భవన నిర్మాణాలు ప్రారంభించగా బిల్లులు ఆలస్యం కావడంతో చాలా భవన నిర్మాణాలు నేటికీ పూర్తికాలేదు. ఇటీవల చాలా భవనాలకు బిల్లులు రావడంతో నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. అయితే గత ఏడాది డిసెంబర్‌లో హెల్త్ క్లినిక్ భవనానికి స్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ ఏర్పాటు చేశారు కానీ స్లాబ్ మాత్రం వేయలేదు. మంగళవారం స్లాబ్ వేసేందుకు అంతా సిద్ధం చేసి కాంక్రీట్ కలిపి సెంట్రింగ్‌పై వేస్తుండగా సెంట్రింగ్ ఒక్కసారిగా ఊడి కింద పడింది. దీంతో ఒక్కసారిగా అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. త్రుటిలో కూలీలకు ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఇలాంటి నాణ్యతా ప్రమాణాలతో భవనాలు నిర్మించడం దారుణమని గ్రామస్థులు అంటున్నారు. సంబంధిత వ్యక్తులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వీడియో కాల్‌లో నాణ్యత పర్యవేక్షించిన డీఈ! :

స్లాబ్ వేస్తుండగా సెంట్రింగ్ ఊడిపడిపోవడంపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ జేఈ రవితేజను ఆంధ్రజ్యోతి ఫోన్‌లో వివరణ కోరగా పనుల నాణ్యతను తాను దగ్గర ఉండి పర్యవేక్షిస్తుండగా డీఈ వీడియో కాల్‌లో పర్యవేక్షించారని జేఈ తెలియజేశారు. సెంట్రింగ్‌కి ఉపయోగించే కర్రలు తక్కువ కావడంతోనే ఇలా జరిగిందన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో సహకరించాలి

మోతుగూడెం, ఏప్రిల్ 2: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వై.రామవరం మండలం బొడ్డగండి గ్రామ పంచాయతీలోని పులికొండ గ్రామంలో ఎస్ఐ శివకుమార్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పులికొండ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. యువత గంజాయి, సారా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం పులికొండ యువకులకు వాలీబాల్ కిట్ అందించారు. బొడ్డగండి, నాగలోవ, కల్లెపుగొంది గ్రామాల యువకులతో పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించి గ్రామాల్లో పరిస్థితులు తెలుసుకున్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బొడ్డగండి పైన ఉన్న 12 గ్రామాల ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఏదైనా అవసరం ఉంటే పోలీసులను ఆశ్రయించాలన్నారు. అనంతరం బొడ్డగండి, నాగలోవ, కల్లెపుగొంది గ్రామాల యువకులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాస్, కానిస్టేబుల్స్ పోసయ్య, కన్నప్ప రెడ్డి, గంగరాజులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పింఛన్లు ఇవ్వాలి

వరరామచంద్రాపురం, ఏప్రిల్ 2: గ్రామ సచివాలయ సిబ్బందితో వితంతు, వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేయించాలని మంగళవారం మండల టీడీపీ నాయకులు ఎంపీడీవో ఫణీంద్రకు వినతి అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి పింఛన్లు సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, నాయకులు బీరక సూర్యప్రకాష్‌రావు, సవలం రాజేంద్రప్రసాద్, పులి దుర్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

రాజవొమ్మంగి ఏప్రిల్ 2: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెన్షన్ పంపిణీకి వాలంటీర్లను తప్పిస్తూ ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో సచివాలయ సిబ్బందితో లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయించాలని టీడీపీ, జనసేన నాయకులు డిమాండ్ చేశారు. రాజవొమ్మంగి ఎంపీడీవోకు టీడీపీ మండలాధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన మండలాధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందించారు. టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

ఎటపాక, ఏప్రిల్ 2: పాలిసెట్ -24 ప్రవేశ పరీక్షకు గాను రెండు చోట్ల ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎటపాక జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె.రామ సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి నిష్ణాతులైన అధ్యాపకులతో ఎటపాక జీఎంఆర్ పాలిటెక్నిక్ నందు శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి చింతూరు ఏపీటీడబ్ల్యూఆర్ (గర్ల్స్)హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు కె.పావని ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పాలిసెట్ ఉచిత శిక్షణకు చింతూరు ఐటీడీఏ పీవో కానూరి చైతన్య అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఉచిత శిక్షణ సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేయనున్నట్లు చెప్పారు. ఇౌజూయ్ఖ్బిఇబజీఠి.జీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సబ్ పోస్టాఫీసులో ఆధార్ సెంటర్

మారేడుమిల్లి, ఏప్రిల్ 2: స్థానిక సబ్ పోస్టాఫీస్‌లో మంగళవారం ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు తాతు నాయుడు తెలిపారు. చిన్న పిల్లల ఎన్‌రోల్మెంట్, కొత్త ఆధార్ నమోదు, చిరునామా, పుట్టినతేదీ, పేర్లు మార్పులు, చేర్పులు, తదితర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండల ప్రాంత ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన

రంపచోడవరం, ఏప్రిల్ 2: సికిల్ సెల్‌తో బాధపడేవారు వైద్యాధికారుల సూచనలు పాటించాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.లక్ష్మి అన్నారు. మంగళవారం ఏరియా ఆసుపత్రిలో సికిల్ సెల్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలని, అలాగే ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌన్సిలర్ నారే వాసు తదితరులు పాల్గొన్నారు.

'వంతలకే సీటు కేటాయించాలి'

కూనవరం,ఏప్రిల్ 2: మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికే రంపచోడవరం అసెంబ్లీ టీడీపీ సీటు కేటాయించాలని మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు పొడియం అప్పారావు కోరారు. మండలంలోని టేకుబాక గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి, పోలవరం సమస్యలపై వంతల రాజేశ్వరి అనేక పోరాటాలు చేశారని ఆ కోణంలో ప్రజలకు మరింత దగ్గరయ్యారన్నారు. వంతల రాజేశ్వరికి సీటు ఇస్తే టీడీపీ రంపచోడవరంలో సునాయాసంగా గెలుపొందుతుందన్నారు. కాబట్టి టీడీపీ కార్యకర్తల మనోభావాలు గౌరవించి అసెంబ్లీ స్థానాన్ని వంతలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గడేశుల ప్రేమ్‌చంద్, రసూల్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

'అధిష్ఠానం పునరాలోచించాలి'

వై.రామవరం,ఏప్రిల్2: అల్లూరిజిల్లా రంపచోడవరం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్‌పై అధిష్ఠానం పునరాలోచించి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికి టిక్కెట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు చెల్లిబోయిన శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. గత ఐదు సంవత్సరాల్లో రాజేశ్వరి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని ధర్నాలు చేసేటప్పుడు ఆమెపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం కృషి చేశారని నాయకులు తెలిపారు. పార్టీ జెండానే పట్టుకోని మిరియాల శిరీషకు టిక్కెట్ ఇవ్వడంపై వారు నిరసన వ్యక్తం చేశారు. ఐవీఆర్ సర్వేలు పార్టీ నాయకుల అభిప్రాయాలు ప్రకారం టిక్కెట్ మార్చి రాజేశ్వరికి టిక్కెట్ కేటాయిస్తే తామంతా టీడీపీని గెలిపించుకుంటామని లేకుంటే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వీకా నరసన్నదొర, క్లస్టర్ ఇన్‌చార్జి కె.సత్యనారాయణ, వెంకన్నదొర, ఎం.బంతిరాజు, కె.తమ్మిరెడ్డి, కుంజం సత్తిబాబు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

'కాపులంటే ఎందుకు చిన్నచూపు మోదీజీ'

దివాన్‌చెరువు, ఏప్రిల్ 2: కాపులంటే ప్రధాని మోదీజీకి చిన్నచూపు ఎందుకో అర్థం కావడంలేదని డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు యాళ్ల మాచరయ్య అన్నారు. రాష్ట్రంలో బీజేపీ పోటీచేస్తున్న 10 అసెంబ్లీ, 6 ఎంపీ స్థానాల్లో కాపు సామాజిక వర్గానికి ఎన్నిసీట్లు కేటాయించారో ప్రకటించాలని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించి కాపుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. అదే పరిస్థితి ఏపీలో కూడా తలెత్తిందన్నారు.

ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు ముమ్మరం చేయాలి

- రాజమహేంద్రవరం రూరల్ రిటర్నింగ్ అధికారి తేజ్‌భరత్
- పొట్టిలంక చెక్‌పోస్టు తనిఖీ


సీఐ తులసీధర్‌తో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి తేజ్‌భరత్

కడియం, ఏప్రిల్ 2: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు, ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా చూసుకోవడంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలని రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని పొట్టిలంక చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు క్షేత్రస్థాయిలో విధులను నిర్వర్తించే వివిధ నోడల్ అధికారుల పర్యవేక్షణపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు వివిధ మార్గాల్లో నగదు, వస్తువులు, మద్యం తరలించే అవకాశం ఉందని, చెక్‌పోస్టుల వద్ద షిఫ్టుల వారీగా విధులు నిర్వర్తించే సిబ్బంది సమయపాలన పాటించాలని, విధిగా హాజరు రిజిస్టరులో సంతకాలు చేయాలని చెప్పారు. ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యాలు మేర తనిఖీలు నిర్వహించాలని, అనుమానం కలిగిన వారిపై మరింత దృష్టి పెట్టాలని చెప్పారు. వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాల పనితీరుపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా మీదుగా జాతీయ రహదారుల ప్రధాన మార్గాలు వెళ్తున్నాయని, ఆ మేరకు వాహనాలు, రవాణా వ్యవస్థ, వ్యక్తుల కదలికలపై నిఘాను మరింత ఎక్కువగా చేపట్టాలని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. నిఘా నిర్వహించడంలో నిబద్ధతతో ఉండడం, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు వద్ద మరింత ఎక్కువగా నిఘా నిర్వహించాలని తేజ్‌భరత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు బి.రమాదేవి, సీఐ బి.తులసీధర్, డిటీ సుధీర్ తదితరులున్నారు.

పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేయాలి

- అధికారులకు టీడీపీ నాయకుల వినతి


రాజమహేంద్రవరంలో ఏసీ సత్యవేణికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2: సామాజిక పింఛన్లను ఎప్పటిలాగే ఇంటింటికీ వెళ్లి బట్వాడ చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సత్యవేణికి విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయానికి మంగళవారం వెళ్లి విన్నవించారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణి, యిన్నమూరి రాంబాబు, కొయ్యల రమణ, మాటూరి రంగారావు, కోరిమిల్లి విజయశేఖర్, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగుకుమారి, సింహనాగమణి, రేలంగి శ్రీదేవి పాల్గొన్నారు.

పింఛన్లు ఆపేయడం దారుణం : గన్ని కృష్ణ

పేదలకు, దివ్యాంగులకు ఇంటింటికీ ఇచ్చే పింఛన్లు చంద్రబాబు నిలుపుదల చేయించారన్న ప్రచారంలో వాస్తవం లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఓ ప్రకటనలో అన్నారు. ప్రజలను మభ్యపెట్టడంలో ఆరితేరిన జగన్.. పేదలకు ఇచ్చే పింఛన్ల విషయంలో మరోసారి తన నిజస్వరూపాన్ని బయట పెట్టాడన్నారు. తన వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం పేదల పింఛన్లు ఆపేయడం దారుణమన్నారు.

పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేయాలి

రాజానగరం/కడియం/కోరుకొండ, ఏప్రిల్ 2: వృద్ధులు, దివ్యాంగ, వితంతు తదితరులకు నెల నెలా అందించే సామాజిక పింఛన్లను గ్రామ సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా నేరుగా లబ్ధిదారులకు ఇంటి వద్దే పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు కోరారు. ఈ మేరకు రాజానగరంలో ఎంపీడీవో జ్యోతిర్మయికి, కడియంలో ఎంపీడీవో రాజ్‌మనోజ్‌కు, కోరుకొండలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారికి మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా నగదు పంపిణీ కార్యక్రమాల నుంచి వలంటీర్లను తప్పిస్తూ సచివాలయ ఉద్యోగులు ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందని, ఈ నేపథ్యంలో గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్లు పంపిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాజానగరంలో టీడీపీ మండలాధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, బచ్చు ప్రసాద్, వంక మల్లిబాబు, సంగీత సత్తిబాబు, కొణతం నర్సింహారావు, చిట్టిప్రోలు పద్దరాజు, కడియంలో టీడీపీ, జనసేన మండలాధ్యక్షులు వెలుగుబంటి నాని, ముద్రగడ జమీ, కడియపుసావరం సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ, ఎంపీటీసీలు నాగిరెడ్డి రామకృష్ణ, కలిదిండి విశాలాక్షి పాల్గొన్నారు. కోరుకొండలో అడపా వీరబాబు, మారిశెట్టి రమణ, మాతా ప్రభు, దాశెట్టి శ్రీనివాస్, కామిశెట్టి దొరబాబు పాల్గొన్నారు.


రాజానగరంలో ఎంపీడీవో జ్యోతిర్మయికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

టీడీపీలో 500 మంది చేరిక


టీడీపీలోకి చేరిన కార్యకర్తలతో ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2: రాజమహేంద్రవరం 29వడివిజన్‌లో మంగళవారం సుమారు 500మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రెడ్డి మణి, దొండపాటి సత్యంబాబు, మరుకుర్తి రవియాదవ్, జనసేన ఇన్‌చార్జి అనుశ్రీ తనసత్యనారాయణ, యిన్నమూరి దీపు, బీజేపీ నాయకుడు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ పాల్గొని పార్టీ కండువాలతో కడియాల వీరభద్రరావు, కడియాల శ్రీనివాస్, కడియాల శ్యామ్‌కుమారులతో సహా 500 మందిని పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాబోతుందని వాసు అన్నారు.

22, 29 డివిజన్లలో ఇంటింటా ప్రచారం

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2: రాష్ట్రాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసే నాయకుడు చంద్రబాబు మాత్రమేనని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. 22, 29 డివిజన్లలో మంగళవారం ఇంటింట ప్రచారం చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

నల్గొండలో జనసేన నాయకుల ప్రచారం

సీతానగరం, ఏప్రిల్ 2: ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన-టీడీపీ-బీజేపీ నియోజవర్గ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ గెలుపు కోసం తోట పవన్ ఆధ్వర్యంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు నల్గొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట నవీన్ మాట్లాడుతూ బలరామకృష్ణకు ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో వలవల రాజా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రజకులంతా టీడీపీ వెంటే

రజక చైతన్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారాముడు

కోరుకొండ, ఏప్రిల్ 2: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని రజకులంతా టీడీపీకి అండగా ఉంటామని, రజకులను ఆదుకున్నది టీడీపీయేనని రజక చైతన్య సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి మాతా సీతారాముడు కోరుకొండలో విలేకరులకు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు పలువురు మంగళవారం ఇర్రిపాక గ్రామంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నెహ్రూకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆవిర్భావం నుంచి రజకులను ప్రోత్సహించడంలో టీడీపీ ముందుంటుందన్నారు. కులవృత్తులకు అవసరమైన పరికరాలు, విద్యార్థులకు ఉన్నత విద్యనందించిన ఘనత టీడీపీదేనన్నారు.

నేడు కోరుకొండలో దివ్యాంగుల సదరం శిబిరం

కోరుకొండ, ఏప్రిల్ 2: మండలంలోని కోరుకొండ ప్రభుత్వ హైస్కూల్లో జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి ఆధ్వర్యంలో దివ్యాంగుల వైకల్య నిర్ధారణ పరీక్షా శిబిరం ఏర్పాటు చేసినట్టు మండల విద్యా శాఖాధికారి టి.కుశలవదొర తెలిపారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. నిర్ధారణ అనంతరం సదరం సర్టిఫికెట్స్, స్లాట్ కేటాయించడంలో ప్రాధాన్యమిస్తారన్నారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులకు, వారి తల్లిదండ్రులకు ఉచిత భోజనం ఏర్పాటు చేశామన్నారు. సీతానగరం, రాజానగరం, కోరుకొండ మండలాలతోపాటు గోకవరం, రంగంపేట మండలాలకు చెందిన దివ్యాంగులకు ఇక్కడే నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని ఎంఈవో చెప్పారు. కాగా సదరమ్ స్లాట్ ఆన్‌లైన్‌లో బుకింగ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 4నుంచి జూన్ వరకు కొత్త బుకింగ్‌లు ప్రారంభమవుతాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులందరూ ఆయా పాఠశాలలోని దివ్యాంగులను ఈ శిబిరానికి తీసుకురావాలని సూచించారు.

రాజమహేంద్రిలో క్యాంపస్ డ్రైవ్

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 2: రాజమహేంద్రి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం ఒమేగా హెల్త్ కేర్ కంపెనీ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. బీఎస్సీ లైఫ్ సైన్సెస్ చదివిన విద్యార్థినులకు మాత్రమే రిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరిగిందని, 80 మంది హాజరుకాగా 40 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తేతలి సత్యసౌందర్య తెలిపారు. క్లౌడ్స్ అండ్ కోడ్స్ సౌజన్యంతో నిర్వహించిన ఈ క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఒమేగా హెల్త్ కేర్ కంపెనీ నుంచి మోహన్ వైద్యనాథన్, క్లౌడ్స్ అండ్ కోడ్స్ సీఈవో రాజేష్, స్రవంతి, పుష్ప, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సారా బట్టీలపై దాడులు

రంగంపేట, ఏప్రిల్ 2: సారా బట్టీలపై దాడులు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ పి.విజయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. మండలంలోని ఈలకొలను గ్రామ శివారు జీడిమామిడి తోటల్లో సారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి రెండు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారిని పెద్దాపురం కోర్టుకు రిమాండ్‌కు పంపించామని ఎస్ఐ తెలిపారు.

వడిశలేరులో 'న్యాయం కోసం నల్లమిల్లి'


వడిశలేరులో పర్యటిస్తున్న రామకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు

రంగంపేట, ఏప్రిల్ 2: మంగళవారం మండలంలోని వడిశలేరు గ్రామంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి 'న్యాయం కోసం నల్లమిల్లి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ మనుగడ, కార్యకర్తల ఆత్మగౌరవం కోసం రామకృష్ణారెడ్డికి అనపర్తి సీటును ఖరారు చేయాలన్నారు. ఈ విషయంలో జాప్యానికి నిరసన తెలియజేస్తూ ప్రజాక్షేత్రంలో న్యాయపోరాటానికి తమ మద్దతు తెలియజేస్తూ రామకృష్ణారెడ్డికి తీర్మానపత్రాన్ని అందించారు. కాగా అనపర్తి ఎమ్మెల్యే సీటును టీడీపీకే కేటాయించాలని మండలంలోని మర్రిపూడిలో 250 మంది కార్యకర్తలతో గత నెల 29న పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానాన్ని అమోదించామని నాయకులు మోదుకూరి సత్తిరాజు, పుట్టా వెంకటేశ్ తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెలుగుబంటి సత్తిబాబు, ఆళ్ల బాబీ, మా చిన వెంకన్నదొర, బుల్లిదొర, ఉండ్రాజవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి మండపేట నియోజకవర్గంలో పర్యటన

అనపర్తి, ఏప్రిల్ 2: న్యాయం కోసం నల్లమిల్లి పేరిట ఐదు రోజులుగా చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం పెదపూడి మండలం గొల్లలమామిడాడతో ముగుస్తుందని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. 5వ తేదీ నుంచి మండపేట నియోజకవర్గం రాయవరంలో తన తల్లి సత్యవతితో కలిసి తమ బంధువులను, మూలారెడ్డి అభిమానులను కలుసుకుని వారి అభిప్రాయం సేకరించి ముందుకు సాగుతానన్నారు. అలాగే మండపేట, రాజమహేంద్రవరం, రావులపాలెం, కొత్తపేట, కాకినాడ, కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో పర్యటిస్తానని ఆయన పేర్కొన్నారు.

మహిళ తలపై ఇనుపరాడ్డుతో దాడి

బంగారం దోపిడీ.. బాధితురాలు ఆసుపత్రికి తరలింపు

అనపర్తి, ఏప్రిల్ 2: మహిళను దుండగుడు తీవ్రంగా గాయపచి ఆమె మెడలోని బంగారు గొలుసు దొంగిలించిన సంఘటన మంగళవారం అనపర్తి మండలం పీరా రామచంద్రపురంలో జరిగింది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. గ్రామంలో నల్లమిల్లి సాయిరామారెడ్డి మంగయ్యమ్మ దంపతులు ఎలక్ట్రికల్ హార్డ్‌వేర్ దుకాణం నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయిరామారెడ్డి పనులపై బయటకు వెళ్లడంతో మంగయ్యమ్మ షాపులో వస్తువులు చక్కబెట్టుకుంటోంది. ఇంతలో టోపీ ధరించి అక్కడికి వచ్చిన వ్యక్తి ఏదో వస్తువు కావాలన్న నెపంతో షాపులోకి ప్రవేశించాడు. అప్పటికే సామాను సర్దుతున్న ఆమెపై అతనితో తెచ్చుకున్న ఇనుపరాడ్డుతో తలపై మోదాడు. ఆమె వెనుకకు పడిపోవడంతో మెడలోని ఆరు కాసుల సూత్రాల తాడును తెంపుకుని పరారయ్యాడు. ఆమె కేకలు వేయడంతో అక్కడకు చేరుకున్న స్థానికులు ఆమెను అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి రాజమహేంద్రవరం తరలించారు. బాధితురాలి వాంగ్మూలం మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామారావు తెలిపారు.

కూటమి విజయం ఖాయం

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికుమార్తె శిరీష

రాజమహేంద్రవరం రూరల్, ఏప్రిల్ 2: కూటమి విజయం ఖాయమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పెద్దకుమార్తె కంఠంనేని శిరీష అన్నారు. రూరల్ నియోజవర్గం పరిధిలోని రాజమహేంద్రవరం 19వ డివిజన్‌లో ఇంటింట ఎన్నికల ప్రచారం చేశారు. మంగళవారం సాయంత్రం తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ ఆధ్వర్వంలో జరిగిన ఇంటింట ప్రచారంలో శిరీష పాల్గొని ప్రజలకు కరపత్రాలు పంచారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ 19వ డివిజన్ లో చూస్తే టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆనందం వ్యక్తంచేశారు. తన తండ్రి ఎమ్మెల్యే గోరంట్లను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో గొందేశి మాధవీలత, హరినాద్, పిల్లా తనూజ, ముత్తాబత్తుల విజయకుమారి, కొయ్యన కుమారి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన అవసరం

జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతిర్మయి

రాజమహేంద్రవరం రూరల్, ఏప్రిల్ 2: భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కలిగి వుండాలని జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ వై.జ్యోతిర్మయి అన్నారు. ఓఎన్‌జీసీ కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం విద్యార్థులకు భూసార పరిరక్షణ, పరీక్షలపై జరిగిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మట్టి నమూనాలు, ప్రయోజనాలు, ఆవశ్యకతను రాజమహేంద్రవరం మండల వ్యవసాయాధికారి భీమరాజు వివరించారు. అనంతరం ఏరువాక శాస్త్రవేత్త సీహెచ్ నరసింహరావు మాట్లాడుతూ తొర్రేడు గ్రామంలో కేవీ ఆధ్వర్యంలో మట్టి నమునాలు రైతుల నుంచి సేకరించిన అనంతరం ఫలితాలపై రైతులకు వివరిస్తామన్నారు. మట్టి నమునాలు తీసే విధానాన్ని వ్యవసాయాధికారులు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్గజైన్, కేవీకే శాస్త్రవేత్త సత్యవేణి, ఏడఏలు డి.శ్రీనివాస్‌రెడ్డి, జయరామలక్ష్మి, వ్యవసాయాధికారిణి శాంతఆలివ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శర్మ సేవలు అభినందనీయం



రాజానగరం, ఏప్రిల్ 2: జీఎస్ఎల్ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి సీఈవోగా, ప్రిన్సిపాల్‌గా, జీఎస్ఎల్ సంస్థల డీన్‌గా సుదీర్ఘ కాలం బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ వై.వి.శర్మ సేవలు అభినందనీయమని జీఎస్ఎల్ వైద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు అన్నారు. డాక్టర్ శర్మ ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ శర్మ సేవలను ఆసుపత్రి డైరెక్టర్లు జి.రామకృష్ణ, వి.శరత్‌కుమార్, పి.నవీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ గురునాథ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టీవీఎస్పీ మూర్తి, పలువురు ప్రొఫెసర్లు కొనియాడారు.

శారదాపీఠంలో ప్రత్యేక పూజలు


వేదపఠనం, పుష్పాంజలికి హాజరైన భక్తులు

రాజమహేంద్రవరం కల్చరల్ ఏప్రిల్ 2: పవిత్ర గోదావరి నదీ తీరాన (పుష్కర్‌ఘాట్) శ్రీ శారదామాత మండపంలో మంగళవారం ఉదయం ఆరతి, వేదపఠనం, పుష్పాంజలి నిర్వహించారు. శారదాదేవి దక్షిణ భారత దేశ యాత్రలో భాగంగా 1911 ఏప్రిల్ 2న రాజమహేంద్రవరం సందర్శించారు. 113 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్వామి పరియానందజీ మహరాజ్, స్వామి వేదవిద్యానంద నందజీ మహరాజ్, స్వామి రఘువీరానందజీ మహరాజ్, స్వామి సేవ్యానంద మహరాజ్, స్వామి ప్రజ్ఞానాథనందజీ మహరాజ్, స్వామి అర్చనానందజీ మహరాజ్, భక్తులు పాల్గొన్నారు. కోరుకొండ రోడ్డులోని రామకృష్ణ మఠంలో సాయంత్రం 4గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో 200 మంది పేదలకు చీరల పంపిణీ చేశారు.

అనపర్తిలో బంగారం చోరీ

అనపర్తి, ఏప్రిల్ 2: అనపర్తిలోని ఓ ఇంటిలో సోమవారం రాత్రి దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి 18 కాసుల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఎస్ఐ రామారావు వివరాల ప్రకారం.. స్థానిక శేషయ్యమ్మ నగర్‌లో నివాసం ఉంటున్న కొవ్వూరి సీతారామారెడ్డి దంపతులు స్థానికంగా కిళ్ళీషాపు నిర్వహిస్తున్నారు. సోమవారం వీరు ఇంటికి తాళాలు వేసుకుని షాపుకు వచ్చి వ్యాపారం చక్కబెట్టుకుని రాత్రికి ఇంటికి చేరుకున్నారు. అప్పటికే ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడం బీరువా తెరచి ఉండడంతో దొంగతన జరిగిందని భావించి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.


తాగునీటి సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం

రాజమహేంద్రవరం అర్బన్, ఏప్రిల్ 2: గోదావరి తీర ప్రాంత ప్రజల తాగునీటి ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని, గోదావరిలో ఇసుక అక్రమ డ్రెడ్జింగ్ నిలిపివేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. రాజమహేంద్రవరం శ్యామలాసెంటర్‌లో మంగళవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. నగరంలోని లూథర్‌గిరి, వాంబే కాలనీ, గాదిరెడ్డి నగర్, ఆనందనగర్, తారకరామ నగర్, పద్మావతినగర్ వంటి ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారన్నారు. రూరల్ మండలంలో కాతేరు, వెంకటనగరం గ్రామాల ప్రజలు నిరంతరం తాగునీటి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలక మండలి లేకపోవడంతో అధికారుల ప్రత్యేక పాలనలో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గోదావరి నదిలో ఇసుక అక్రమ డ్రెడ్జింగ్ వల్ల భూగర్భజలాలు అడుగుంటుతున్నాయన్నారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (బుధ) సా. 6.24
సహరి(గురు) ఉ. 4.34

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమండ్రి	41.0	25.0



నేడు చంద్రబాబు ప్రజాగళం

రావులపాలెం, రామచంద్రపురంలలో బహిరంగ సభలు
రేపు కొవ్వూరు, గోపాలపురంలలో..

అమలాపురం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తొలిసారిగా టీడీపీ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ప్రజాగళం పేరుతో ఎన్నికల సభల్లో పాల్గొననున్నారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని రావులపాలెం, రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని ద్రాక్షారామ బహిరంగ సభలకు అశేష జనవాహినిని తరలించేందుకు టీడీపీ కూటమి శ్రేణులు కృషి చేస్తున్నాయి. ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీడీపీ నేతలు జన సమీకరణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ జోన్-2 ఇన్‌చార్జి సుజయ కృష్ణ రంగారావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, అమలాపురం లోక్‌సభ అభ్యర్థి గంటి హరీశ్‌మాధుర్, కొత్తపేట, రామచంద్రపురం అసెంబ్లీల టీడీపీ అభ్యర్థులు బండారు సత్యానందరావు, వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై మంగళవారం సమీక్షించారు. కొత్తపేటలో జరిగిన సమావేశంలో చంద్రబాబు సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు నిర్వాహకులు దిశానిర్దేశం చేశారు. రావులపాలెం సెంటర్లోని కెనాల్ రోడ్డులోను, ద్రాక్షారామలోని బోసుబొమ్మ సెంటర్ మూడు రోడ్ల కూడలిలో సభల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. చంద్రబాబు పర్యటన ద్వారా కోనసీమ జిల్లాలో కూటమి కేడర్‌లో జోష్ పెరగనుంది.

చంద్రబాబు పర్యటన ఇలా

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం అధినేత చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో బయలుదేరి 1.20కు బేగంపేట ఎయిర్‌పోర్టుకి వస్తారు. 2.30 గంటలకు రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకి వస్తారు. 2.50కు హెలికాప్టర్‌లో బయలుదేరి అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామ సమీపంలోని మల్లయ్యదొడ్డి వద్ద హెలిపాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి రావులపాలెం టీడీపీ ఆఫీస్ సెంటర్‌కు చేరుకుంటారు. సాయంత్రం 3.30 నుంచి 5 వరకు బహిరంగసభలో పాల్గొంటారు. 5.15కు రోడ్డు మార్గంలో బయలుదేరి రామచంద్రపురం మండలం ద్రాక్షారామలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గరకు చేరుకుంటారు. అక్కడ రాత్రి 7 గంటల నుంచి 8.30 వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం 8.45కు రోడ్డు మార్గాన బయలుదేరి రామచంద్రపురం వీఎస్ఎమ్ కాలేజీకి చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 4న 10.25కు రోడ్డు మార్గన బయలుదేరి వీఎస్ఎమ్ కాలేజీ గ్రౌండ్‌లో 10.30 నుంచి 1 వరకు జరిగే సభలో పాల్గొంటారు. భోజనం విరామం తర్వాత 2 గంటలకు రామచంద్రపురం 16 వార్డులోని కోరుకొండ రామకృష్ణ లే అవుట్ హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుంచి హెలికాప్టర్‌లో కొవ్వూరులోని జరిగే బహిరంగ సభకు వెళతారు. అనంతరం రాత్రి నల్లజర్లలో జరిగే సభలో బాబు పాల్గొంటారు.


మీ మావయ్య వచ్చాడు : చిన్నారిని భుజంపై ఎత్తుకుని నడుస్తున్న పవన్..పట్టరాని ఆనందంలో బాలిక తల్లి


మరువం సార్ : చర్చిలో పవన్‌కు పాస్టర్స్ సన్మానం


దర్గాలో ప్రార్థనలు

అదిరిన రోడ్ షో

జనం జేజేలు


హత్తుకున్న..అభిమానం.. దగ్గరైన దూరం : పిఠాపురాన మహిళను ఓదార్చుతున్న పవన్


యు.కొత్తపల్లిలో పవన్‌కు జ్ఞాపిక

మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా..

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)/ పిఠాపురం/యు.కొత్తపల్లి: మండుటెండలోను ఆప్యాయ పలకరింపులు.. దారిపొడవునా అభివాదాలు.. రైతులతో ముచ్చట్లు.. గ్రామస్తులతో మాటామంతీలు..మహిళలతో సరదా స్టెప్పులు.. విద్యార్థులతో సెల్ఫీలు.. కలవడానికి వేచిచూస్తున్న ప్రతి ఒక్కరిని చూసి చిరునవ్వులు.. కారు ఆపి యోగక్షేమాల ఆరాలు.. కష్టాల్లో ఉన్నామని కలవడానికి వచ్చిన దివ్యాంగులకు ధైర్యవచనాలు.. ఇలా జనసేనాని జనం బాటపట్టారు. మీ చెంతకే వస్తున్నానంటూ సామాన్య నాయకుడి మాదిరి వెళ్లి కలిశారు.. దీంతో జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పవన్ కల్యాణ్ నాలుగో రోజు పర్యటన సూపర్ హిట్ అయింది. ఆరున్నర గంటలపాటు సుమారు 30 కిలోమీటర్ల మేర మంగళవారం పవన్ నిర్వహించిన భారీ రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులు పట్టారు.. పూలవాన కురిపించారు. వీరందరికీ పవన్ అభివాదం చేస్తూ నిర్విరామంగా రోడ్డుషో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రోడ్‌షో సాయంత్రం 4.30 గంటలకు ముగిసింది. గోకులం గ్రాండ్ హోటల్‌లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కూటమి పార్టీల నాయకులు, నియోజకవర్గ నేతలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గొల్లప్రోలు హెలిప్యాడ్ నుంచి మంగళవారం రాత్రి పవన్ రోడ్డుమార్గాన రాజమహేంద్రవరం విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి అమరావతికి బయలుదేరారు. మరోపక్క మంగళవారంతో పవన్ నాలుగురోజుల పిఠాపురం పర్యటన ముగిసింది. తిరిగి 8న రానున్నారు.

- పిఠాపురంలో పవన్‌కు బ్రహ్మరథం
- 30 కి.మీ. మేర మండుటెండలో రోడ్‌షో
- ఆరున్నర గంటలపాటు ఏకధాటిగా..
- దారిపొడవునా నీరాజనం
- ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు..
- కొత్తపల్లిలో సమావేశం అడ్డగింత
- నులకమంచంపై కూర్చుని మాటామంతీ
- మూలపేటలో సరదాగా స్టెప్పులు
- పెరిగిన పోలీసు బందోబస్తు
- ముగిసిన జనసేనాని పర్యటన.. మళ్లీ 8న రాక


మీ బాగు కోసమే వస్తున్నా : రైతుతో పవన్ మాటామంతీ
వే..ఆటోవాన్ని : ఆటో డ్రైవర్‌తో పవన్
ఏమ్మా.. నేను మీ తమ్ముడిని.. నేలపై కూర్చుని పలకరింపు
పట్టలేని ఆనందం.. పవన్ పలకరింపుతో పులకింత

48 గంటల ముందే దరఖాస్తు.. అయినను అనుమతిలేదు..

యు.కొత్తపల్లి సురక్ష ఫంక్షన్ హాలులో ఉప్పాడ, కొత్తపల్లి, వాకతిప్ప, కొండెవరం తదితర గ్రామాలకు చెందిన జనసేన వీరమహిళలతో పవన్‌కల్యాణ్ సమావేశం ఏర్పాటు చేశారు. కాసేపట్లో పవన్ ప్రసంగిస్తారనగా ఎన్నికల అధికారులు అడ్డంకులు కల్పించారు. 48 గంటల ముందే జనసేన వర్గాలు సమావేశం అనుమతికి దరఖాస్తు చేశారు. రోడ్‌షోకు, ఇతర సమావేశాలకు అనుమతిచ్చారు. కానీ కొత్తపల్లి సమావేశానికి అనుమతి లేదని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు వచ్చి చెప్పారు. పవన్ కల్యాణ్ అధికారులతో చర్చించిన తర్వాత సమావేశం రద్దుకు జనసేన నిర్ణయించింది. చివరకు ఐదు నిమిషాలు మాట్లాడి సమావేశాన్ని ముగించారు. పిఠాపురం తన స్వస్థలమని.. తాను ఇక్కడే ఉంటానన్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అందరి కష్టాలు వింటానని మాటిచ్చారు.

వెల్లువెత్తిన.. అభిమాన పవనాలు

పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పవన్ తొలిసారిగా ఆరున్నర గంటలపాటు ఏకబిగిన 30 కిలోమీటర్ల మేర రోడ్డుషో నిర్వహించారు. మండుటెండలో సైతం ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. కిలోమీటర్ల కొద్దీ ప్రజలు బారులు తీరారు. తమ అభిమాన నేతను చూసేందుకు గంటల తరబడి ఎదురుచూశారు. హైదరాబాదు నుంచి గొల్లప్రోలులోని హెలీపాడ్‌లో ఉదయం 9.50 గంటలకు దిగిన పవన్‌కల్యాణ్ నేరుగా పిఠాపురం పట్టణం చేరుకుని పశువుల సంత నుంచి రోడ్ షో ప్రారంభించారు. అగ్రహారం, ఆర్టీసీ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్డు మీదుగా ఆంధ్రా బాప్టిస్టు సెంటినరీ చర్చికి చేరుకుని అక్కడ ప్రార్థనలు చేశారు. బైబిల్ సూక్తులు అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. తన భార్య క్రిస్టియన్ అని గుర్తుచేశారు. చర్చిలో ఒక మహిళ తన కష్టాలను పవన్‌కల్యాణ్‌కు విన్నవించింది. ఆమెకు అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు. కొందరు అభిమానులు పవన్‌కు టీగ్లాస్ సెట్ బహుమతిగా అందించారు. అక్కడ నుంచి బయలుదేరి మాధవపురం, ఉప్పరగూడెం, నాగులాపల్లి గ్రామాల మీదుగా పవన్ మధ్యాహ్నం 12 గంటలకు పొన్నాడ చేరుకున్నారు. పొన్నాడ వీధుల్లో నడుచుకుంటూ బషీర్‌బీబీ ఔలియా(బంగారుపాప) దర్గాకు చేరుకున్నారు. మార్గ మధ్యలో కొబ్బరిబొండాలు అమ్మే వ్యక్తితో మాట్లాడారు. పొన్నాడలో ఓ ఇంటి వద్ద నులకమంచంపై కూర్చుని ముచ్చటించారు. అక్కడే నాగులాపల్లికి చెందిన కొత్త జంట పెళ్లి వస్త్రాల్లోనే పవన్ వద్దకు వచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బషీర్‌బీబీ దర్గాలో ప్రార్థనలు చేశారు. చాదర్ వస్త్రాలు సమర్పించారు. అనంతరం మూలపేట జంక్షన్, బీచ్‌రోడ్డు, అమీనాబాదు, ఉప్పాడ గ్రామాల మీదుగా కొత్తపల్లి చేరుకున్నారు. దారి పొడవునా ప్రజలు అపూర్వ రీతిన స్వాగతం పలికారు. వారందరికి కారు ఓపెన్‌టాపు నుంచి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. పలుచోట్ల కారుని ఆపి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వాకతిప్ప, యండపల్లి జంక్షన్ల మీదుగా కొండెవరం చేరుకున్నారు. అక్కడ ప్రజలు భారీగా తరలిరావడంతో కారు దిగి గ్రామంలో నడిచారు. మహిళలతో స్టెప్పులు వేశారు. చిన్నారులు పవన్‌ను ఆలింగనం చేసుకున్నారు. నవఖండ్రవాడ మీదుగా పిఠాపురంలోని డ్రైవర్స్‌కాలనీకి చేరుకున్నారు. అక్కడ పలుచోట్ల కారు ఆపి కిందకు దిగి వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడారు. మండుటెండలో తిరుగుతున్న పవన్‌కు రైతులు కొబ్బరిబొండాలు అందించారు. ఉప్పాడ రైల్వేగేటు, బంగారమ్మరావిచెట్టు సెంటర్, సినిమా సెంటర్, పాతబస్టాండు, అంబేడ్కర్ సెంటర్, ప్రభుత్వాసుపత్రి సెంటర్, పోలీస్‌స్టేషన్, పాదగయ సెంటర్, జగ్గయ్యచెరువు కాలనీ మీదుగా కుమారపురం చేరుకున్నారు. గ్రామంలో రోడ్ షో నిర్వహించి తాను బస చేసే గోకులం గ్రాండ్‌కు చేరారు. తన సొంత నియోజకవర్గం పిఠాపురం నుంచే గత నెల 30న పవన్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి మంగళవారం ముగించారు. పవన్ తొలివిడత నాలుగు రోజుల పర్యటనతో జనసేనతోపాటు టీడీపీ, బీజేపీ వర్గాల్లో జోష్ నెలకొంది.


పవన్ వెంట : పవన్‌తో నాగబాబు, సుజనా చౌదరి, వర్మ, గిరీష్, కామినేని శ్రీనివాస్, చినరాజప్ప తదితరులు

పెరిగిన బందోబస్తు..

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం నాటి పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల ముసుగులో కొందరు కిరాయి మూకలు వచ్చి సన్నని బ్లేడుతో తనను, తన సెక్యూరిటీని కోస్తున్నారని, ప్రత్యర్థి పార్టీ పన్నాగాలు తెలుసుకదా అంటూ సోమవారం జరిగిన సమావేశంలో పవన్ సంచలన వాఖ్యలు చేశారు, ఈ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇద్దరు డీఎస్పీలతోపాటు పలువురు సీఐలు, ఎస్ఐలను బందోబస్తు నిమిత్తం వినియోగించారు.

14 అంశాలతో..పిఠాపురం మేనిఫెస్టో..

పిఠాపురం, ఏప్రిల్ 2: పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారం నిమిత్తం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ రూపొందించిన కరపత్రాలను జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆవిష్కరించారు. పిఠాపురం మండలం కుమారపురంలోని గోకులం గ్రాండ్‌లో మంగళవారం రాత్రి పవన్ చేబ్రోలు బహిరంగసభలో పిఠాపురం అభివృద్ధికి ప్రకటించిన 14 అంశాల మేనిఫెస్టో, వర్మ ఇస్తున్న హామీలతో రూపొందించిన కరపత్రం ఆవిష్కరించారు. ఇదే కరపత్రంలో తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి, 18 సంవత్సరాల్లో చేసిన సేవా కార్యక్రమాలను వర్మ పొందుపరిచారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ పిఠాపురాన్ని స్వస్థలంగా చేసుకుని, ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. బుధవారం నుంచే ఇంటింటి ప్రచారం ప్రారంభిస్తామని.. ప్రతి ఓటరుకు కరపత్రాన్ని అందిస్తామని వర్మ తెలిపారు.


ఆనంద కల్యాణం : పిఠాపురంలో నూతన జంటకు శుభాకాంక్షలు చెబుతున్న పవన్


ఇదీ నా విజన్ : పిఠాపురంలో కరపత్రాలను విడుదల చేస్తున్న పవన్‌కల్యాణ్, వర్మ

పెన్షన్.. టెన్షనెందుకు?

8

- ఉందిగా సచివాలయ వ్యవస్థ
- నేడు పింఛన్ల పంపిణీ డొటే

బడులు ఒంటిపూట మాత్రమే నిర్వహించాలి : డీఈవో

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఒంటిపూట మాత్రమే నిర్వహించాలని జిల్లా పాఠశాల విద్యాధికారి వాసుదేవరావు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తాగునీరు సమృద్ధిగా ఉండేట్లు చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో రెండు పూటలా తరగతులు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనిపై విచారణ చేసి చర్యలు చేపడతామన్నారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో ఒంటిపూట మాత్రమే నిర్వహించాలని సూచించారు.

ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులెదురైతే డయల్ 1967

కాపవరంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్

కొవ్వూరు, ఏప్రిల్ 2 : ధాన్యం విక్రయించడంలో ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదుచేయాలని, ఆర్‌బీకేల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. కొవ్వూరు మండలం కాపవరం ఆర్‌బీకేలో 2023-24 రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలో మొట్టమొదటిగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కె. మాధవీలత, జేసీ ఎన్.తేజ్‌భరత్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి 229 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. 2023 - 24 రబీకి సంబంధించి ధాన్యం మద్దతు ధర 75 కేజీలకు రూ.1637లు, క్వింటాకు ధర రూ.2183లు పొందవచ్చునన్నారు. గోనె సంచులు జిల్లాలోని అన్ని ఆర్‌బీకేల్లో అందుబాటులో ఉంచామన్నారు. ధాన్యం విక్రయించడంలో ఎటువంటి ఇబ్బం దులెదురైనా కొవ్వూరు, రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయాలు,జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబరు 1967, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబరు 8309487151కు ఫిర్యాదు చేయాలన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామన్నారు. జేసీ ఎన్. తేజ్‌భరత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రథమంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో ప్రారంభించామన్నారు. రబీకి సంబంధించి మంగళవారం 6 మండలాల్లో, ఏప్రిల్ 5వ తేదీన 6 మండలాల్లో, మిగిలిన మండలాల్లో 9వ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమలో కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, సివిల్ సప్లయిస్ డీఎం టి.రాధిక, డీఎస్‌వో పి.విజయభాస్కర్, జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాముల నాయుడు, డివిజనల్ సహకార అధికారి వి.కృష్ణకాంత్, డివిజనల్ వ్యవసాయాధికారి పి.చంద్రశేఖర్, తహశీల్దార్ కె.మస్తాన్, ఏవో ఎ.గంగాధర్ పాల్గొన్నారు.


కొవ్వూరు మండలం కాపవరం ఆర్‌బీకేలో తేమశాతం కొలిచే యంత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఓటు నమోదుకు 14 వరకూ అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2 : జిల్లాలో 2024 ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్ళు నిండి యువత ఈ నెల 14 వ తేదీలోపు ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే.మాధవీలత తెలిపారు. ఓటరు ఫారం 6 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. 18 ఏళ్ళు నిండిని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆన్‌లైన్‌లో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వచ్చిన అధికారులు ఫారం 8 ద్వారా తమ ఓటు హక్కును బదిలీ చేసుకోవడం లేదా చిరునామా మార్పునకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 14వ తేదీలోగా ఈసీఐ వెబ్‌సైట్ లేదా, ఓటరు హెల్ప్ లైన్‌లో దరఖాస్తుకు ఇదే చివరి అవకాశమని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌పై కలెక్టరేట్‌లో అత్యవసర సేవలు అందించే అధికారులతో సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ పొందడానికి ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన సమగ్రసమాచారాన్ని నోడల్ అధికారి , జిల్లా హౌసింగ్ అధికారి ముత్యాల శ్రీనివాస్ ద్వారా నేరుగా పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో జి . నరసింహులు, హౌసింగ్ పీడీ ఎం.శ్రీనివాస్, డీసీవో ఆర్ శ్రీనివాస్ నాయుడు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో భార్య ఆత్మహత్య.

ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌కి ఏడేళ్ల జైలు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపుల కేసులో ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌తో సహా నలుగురికి కోర్టు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళానికి చెందిన శ్రీదంతా లక్ష్మీ లావణ్య(27)కు రైల్వే భద్రత దళం(ఆర్పీఎఫ్)లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గుజ్జల రవితో 2019 ఫిబ్రవరి 10న వివాహమైంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో రవి విధులు నిర్వర్తిస్తూ రైల్వే క్వార్టర్స్‌లో నివాసం ఉండేవారు. లావణ్యను రవితో పాటు కానిస్టేబుల్ తల్లిదండ్రులు గుజ్జల రాములు, గుజ్జల రమణమ్మ,బంధువులు బొమ్మిడి సుందరమ్మ, తుంగాన జయలక్ష్మి అధిక కట్నం తీసుకురావాలని వేధించి శ్రీకాకుళంలోని పుట్టింటికి పంపించేవారు కాదు. సోదరి పెళ్లి చూపులకు కూడా ఆమెను వెళ్లనీయకపోవడంతో మనస్తాపం చెంది 2021 సెప్టెంబరు 11న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది.లావణ్య తండ్రి ఫిర్యాదుతో అప్పటి టూటౌన్ ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి చార్జిషీటు వేశారు. ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో రవికి ఏడేళ్ళు, మిగతా నలుగురికి మూడేళ్ల చొప్పున శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది.

నిడదవోలులో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

నిడదవోలు, ఏప్రిల్ 2: నిడదవోలు మండలంలోని 22 రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని వ్యవసాయ శాఖాధికారి జి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని తాడిమళ్ల, డి.ముప్పవరం, విజ్జేశ్వరం, తాళ్లపాలెం తదితర గ్రామాల్లో ఏవోతో పాటు మండల ప్రత్యేకాధికారి ఎ.దుర్గేష్, తహసీల్దార్ వి.నాగభూషణం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్‌లో 17వేల ఎకరాల్లో వరి పండించనున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. 11 లక్షల గోనె సంచులు అవసరం కాగా ఇప్పటికే 5.50 లక్షల సంచులు సిద్ధంగా ఉంచామని చెప్పారు.

తాళ్లపూడిలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు



వ్యవసాయ సిబ్బందితో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసరావు

తాళ్లపూడి, ఏప్రిల్ 2: మండలంలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు తహశీల్దార్ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. రబీ సీజన్లో 8440 ఎకరాల్లో రైతులు ధాన్యం పండించారని, పంటకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2183 ఇస్తుందన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గోనె సంచులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైతులు పంట కోసిన అనంతరం రైతుభరోసా కేంద్రంలో తెలిపితే టెక్నికల్ అసిస్టెంట్స్ ధాన్యం నాణ్యత ప్రమాణ పరీక్షలు నిర్వహించి గోనె సంచులు ఇస్తారన్నారు. రైతులు జీపీఎస్ ఉన్న వాహనాల ద్వారా మాత్రమే వారికి కేటాయించిన రైసుమిల్లుకు ధాన్యం తరలించాలని, ధాన్యం కొనుగోలులో ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో తెలపాలని పేర్కొన్నారు.

పశువులకు నీటి కుండీలు ఏర్పాటు

కొవ్వూరు, ఏప్రిల్ 2: వేసవిలో దాహార్తిని తీర్చేందుకు పశువులు, పక్షులకు నీటి కుండీలను ఏర్పాటుచేశారు. మంగళవారం కొవ్వూరులోని మెయిన్‌రోడ్‌లో స్వామి వివేకానంద జీవకారుణ్య సంఘం ఆధ్వర్యంలో పశువులకు నీటి కుండీలు, పక్షులకు రాగులు, సజ్జలు, బియ్యం ఆహారంగా ఏర్పాటుచేశారు. ఈ కుండీలను యువరాజ్ గ్రూప్ యజమాని దుద్దుపూడి రామచంద్రరావు ప్రారంభించారు. కార్యక్రమంలో అనపర్తి గోపాలకృష్ణ, మద్దుల సత్యనారాయణ, వైకె. శ్రీనివాస్, గెల్లా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాలకు క్షీరాధివాసం

కొవ్వూరు, ఏప్రిల్ 2: శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి విగ్రహాలకు క్షీరాధివాసం నిర్వహించారు. కొవ్వూరులోని బసివిరెడ్డి పేటలో వేంకటేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధరణ పునః ప్రతిష్ఠోత్సవాలు మూడో రోజు మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు, చతుస్థానార్చనలు, ప్రతిష్ఠామూర్తులకు కర్మాంగ స్నపనం, ఆదివాస హోమం, క్షీరాధివాసం, నిత్య పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

నిడదవోలు, ఏప్రిల్ 2: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సమయంలో ఎన్నికల నిబంధనలు పాటించాలని, ప్రతి పార్టీ ప్రచారాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. సమావేశంలో పలువురు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌పై కార్యాచరణ

తాళ్లపూడి, ఏప్రిల్ 2: కొవ్వూరు డివిజన్ రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ, సహాయ ఎన్నికల అధికారి, తహశీల్దార్ శ్రీనివాసరావు ఆదేశాలతో మండలంలో హోం ఓటింగ్‌పై కార్యాచరణ చేపట్టారు. వివిధ గ్రామాల్లో 85 ఏళ్ల దాటిన వారు, దివ్యాంగులు ఇళ్ల వద్దకు వెళ్లి.. ఇంటి నుంచే ఓటు వేస్తామని లేదా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేస్తామనే అంశంపై వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నట్టు తహశీల్దార చెప్పారు. సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులను ఇంటింటికీ పంపిచామని ఈ మేరకు ఓటరు జాబితా ప్రకారం 744 మందిని గుర్తించగా 39 మంది ఇంటి వద్దనే ఓటు వేస్తామని అంగీకరించినట్టు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

గోపాలపురం, ఏప్రిల్ 2: ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వీఆర్వో నాగశివ జ్యోతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి చెక్‌పోస్టు సెంటర్ వరకు రెవెన్యూ, పోలీస్, రూటు ఆఫీసర్లు, బీఎల్‌వోలు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో తాహసీల్దార్ వనజాక్షి, డిప్యూటీ తాహసీల్దార్ ఎస్.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

120 లీటర్ల సారా స్వాధీనం

గోపాలపురం, ఏప్రిల్ 2: సారా తయారీ, రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతానని సీఐ సురేష్, ఎస్ఐ సతీష్‌కుమార్ అన్నారు. గోపాలపురం శివారు వడ్లవాని చెరువు సమీపంలో సారా తయారీ స్థావరంపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఈ సందర్భంగా 120 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, ఐదు వేల లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 3 గ్యాస్ సిలిండర్లతో పాటు, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్టు తెలిపారు.

ఓటమి భయంతోనే హోం మంత్రి వ్యాఖ్యలు

టీడీపీ గోపాలపురం అధ్యక్షుడు సత్యనారాయణ

గోపాలపురం, ఏప్రిల్ 2: సామాజిక పింఛన్ల పంపిణీకి తెచ్చిన సొమ్ము ఇవ్వడానికి టీడీపీ అధినేత చంద్రబాబు అడ్డుపడుతున్నాడంటూ హోం మంత్రి తానేటి వనిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ మండలాధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతినెలా ఉద్యోగుల జీతభత్యాలకు, పింఛన్లకు రాష్ట్రంలోని ప్రజల ఆస్తులను నెలకొక దాన్ని తాకట్టు పెట్టి ఐదేళ్ల పాటు పబ్బం గడిపిన జగన్‌రెడ్డికి ఎన్నికల కోడ్ షాక్ తగిలిందన్నారు. పింఛన్ల సొమ్మును కొత్త కాంట్రాక్టర్లకు దారి మళ్లించి లబ్ధిదారుల పొట్టగొట్టారని మండిపడ్డారు. పింఛన్ల పంపిణీకి సొమ్ములు లేక చంద్రబాబుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఓటమి భయంతో విజ్ఞతను మరచి తానేటి వనిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.55 వేల నగదు స్వాధీనం

నల్లజర్ల, ఏప్రిల్ 2: మండలంలోని అనంతపల్లి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో నల్లజర్లకు చెందిన మహిళ నుంచి రూ.55 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నల్లజర్ల నుంచి రాజమహేంద్రవరం వెళుతున్న మహిళ వద్ద రూ.55 వేల నగదు ఉండగా ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు అప్పగించినట్టు పేర్కొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు డుమ్మా

తూతూ మంత్రంగా నల్లజర్ల సర్వసభ్య సమావేశం

నల్లజర్ల, ఏప్రిల్ 2: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బంకా జయలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అయితే అధిక సంఖ్యలో అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశానికి డుమ్మా కొట్టారు. దీంతో వచ్చిన సభ్యులతో సభ నిర్వహించి మమ అనిపించారు. సభ్యులు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం కాలనీలో ఎక్కడా బోరు, పైపులైన్లు వేసిన దాఖలాలు లేవని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎంపీడీవో నరేష్‌కుమార్ మాట్లాడుతూ బుధవారం నుంచి పింఛన్ పంపిణీ కార్యక్రమం సచివాలయాల వద్ద జరుగుతుందన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు పంపిణీ చేస్తారన్నారు. దివ్యాంగులు, మంచంపై ఉన్నవారికి, వృద్ధులకు ఇంటి వద్దకే వచ్చి పింఛను సొమ్ము ఇస్తారన్నారు.

జిల్లా కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు ఖరారు చేశారు. ఈమేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ రాష్ట్రవ్యాప్తంగా 114 మంది అభ్యర్థుల పేర్లు మంగళవారం ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం సిటీ నుంచి బోడా వెంకట్, రూరల్ నుంచి బాలేపల్లి మురళీధర్, అనపర్తి నుంచి డాక్టర్ యల్లా శ్రీనివాసరావు,రాజానగరం నుంచి ముండ్రు వెంకట శ్రీనివాస్, కొవ్వూరు నుంచి అరిగెల అరుణకుమారి, నిడదవోలు నుంచి పెద్దిరెడ్డి సుబ్బారావుల పేర్లను ఏఐసీసీ ప్రకటించింది. అరిగెల అరుణ కుమారి గతంలోనూ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిచెందారు.

రేపు చంద్రబాబు ప్రజాగళం

- గోపాలపురం, కొవ్వూరులో బహిరంగ సభలు
- విజయవంతం చేయాలని అభ్యర్థుల పిలుపు

కొవ్వూరు, ఏప్రిల్ 2: ప్రజాగళం యాత్రలో భాగంగా ఈ నెల 4వ తేదీన టీడీపీ అధినేత చంద్రబాబు కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారని టీడీపీ-జనసేన-బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరులోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరిల ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 4వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు కొవ్వూరు విజయవిహార్ సెంటర్‌లో రోడ్ షో జరుగుతుందని చెప్పారు. స్థానిక దొమ్మేరు రోడ్‌లోని మట్టే వారి రైసుమిల్లులో హెలీప్యాడ్ నుంచి విజయవిహార్ సెంటర్ వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీగా స్వాగతం పలకాలన్నారు. సమావేశం అనంతరం చంద్రబాబును దేవరపల్లి సాగనంపే వరకే ర్యాలీలో పాల్గొన్నాలన్నారు. పాదయాత్రలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక తుంగలోకి తొక్కారని, రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయడమే కాకుండా అప్పులపాలు చేశారన్నారు. రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టును నిలుపుదల చేయడంతో పాటు అన్నివర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. అన్నివిధాల దోచుకుని అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి నెట్టేశారన్నారు. నిరుద్యోగులను మోసం చేసి. ఎన్నికల కోడ్ వచ్చే ముందు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి దగా చేశారన్నారు. పిల్లల భవిష్యత్, రాష్ట్రాభివృది కోసం ఎన్డీఏ కూటమిని బలపర్చుకోవాలన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావు మాట్లాడుతూ కొవ్వూరులో జరిగే ప్రజాగళం సభకు నియోజకవర్గం నుంచి 40 వేలకు పైబడి కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయడానికి కృషిచేయాలన్నారు. సమావేశంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్, దాయన రామకృష్ణ, బేతిన నారాయణ, కురుకూరి బుజ్జి, బీజేపీ నాయకులు బీవీ ముత్యాలరావు, గోపిశెట్టి భువనేశ్వరి, శివకృష్ణ పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేద్దాం : మద్దిపాటి

నల్లజర్ల, ఏప్రిల్ 2: ప్రజాగళం యాత్రలో భాగంగా చంద్రబాబునాయుడు ఈ నెల 4న నల్లజర్లలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మంగళవారం నల్లజర్ల సెంటర్‌లో చంద్రబాబు నిర్వహించే సభా స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ బహిరంగ సభకు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఇదిలా ఉండగా జగన్‌రెడ్డి ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు ఇవ్వలేక టీడీపీ నిందించడం హేయమైన చర్య అన్నారు. ఖనాజా మొత్తం ఖాళీ చేసి సొంత కాంట్రాక్టర్లకు సొమ్ములు ముట్టజెప్పారని పేర్కొన్నారు. బుధవారం నుంచి ప్రతి ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వకపోతే తాము ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణరాజు, మండలాధ్యక్షుడు చోడసాని బాపిరాజు, అచ్యుత సత్యనారాయణ, టీడీపీ దేవరపల్లి, ద్వారకాతిరుమల మండలాల అధ్యక్షులు అంద్రు అనిల్, లంకా సత్యనారాయణ, నాయకులు పసుమర్తి రతీష్, యద్దనపూడి బ్రహ్మరాజు, బీజేపీ నాయకుడు శెట్టిపల్లి శివనాగరాజు పాల్గొన్నారు.



నల్లజర్లలో సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మద్దిపాటి వెంకట్రాజు



కొవ్వూరు సమావేశంలో మాట్లాడుతున్న ముప్పిడి వెంకటేశ్వరరావు

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి: హరిబాబు

చాగల్లు, ఏప్రిల్ 2: టీడీపీ అధినేత చంద్రబాబు కొవ్వూరు పర్యటనను విజయవంతం చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు అన్నారు. నెలటూరు కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరుగుతున్న ప్రచారం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొండయ్యచౌదరి, కేతా సాహెబ్, నాదెళ్ల శ్రీరామ్, తాళ్ళూరి హరిశ్చంద్రప్రసాద్, దొంగ రామకృష్ణ, తాళ్లూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- జనసేన-టీడీపీ- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్
- పలుచోట్ల వైసీపీ నుంచి జనసేన, టీడీపీలోకి చేరికలు



నిడదవోలులో ప్రసంగిస్తున్న కందుల దుర్గేష్

నిడదవోలు, ఏప్రిల్ 2: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని జనసేన-టీడీపీ- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో డాక్టర్ తోపరాల కళ్యాణ్ చక్రవర్తి, పట్టణాధ్యక్షుడు రంగా రమేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది జనసేన సభ్యత్వం స్వీకరించారు. వారందరికీ ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ పట్టణం, మండలంలోని ప్రతి గ్రామంలోను ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని, జనసేనకు వైసీపీ నుంచి భారీగా క్యూ కట్టడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సైకో సీఎంను ఇంటికి పంపాలి : ముప్పిడి

తాళ్లపూడి, ఏప్రిల్ 2: రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన సైకో సీఎం జగన్‌ను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందని, టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలంతా కృషిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కూటమి నియోజకవర్గ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడిలో మంగళవారం సాయంత్రం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి పలువురు నాయకులు టీడీపీలో చేరారు. వారికి ముప్పిడి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా టీడీపీ అధినేత చంద్రబాబు కొవ్వూరు వస్తున్న నేపథ్యంలో మూడు పార్టీల నాయకులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావుతోపాటు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 500మంది టీడీపీలో చేరిక

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 2: రాజమహేంద్రవరం 29వడివిజన్‌లో మంగళవారం సుమారు 500మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రెడ్డి మణి, దొండపాటి సత్యంబాబు, మరుకుర్తి రవియాదవ్, జనసేన ఇన్‌చార్జి అనుశ్రీ తసత్యనారాయణ, యిన్నమూరి దీప, బీజేపీ నాయకుడు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ పాల్గొని పార్టీ కండువాలతో కడియాల వీరభద్రరావు, కడియాల శ్రీనివాస్, కడియాల శ్యామ్‌కుమారులతో సహా 500 మందిని పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాబోతుందని వాసు అన్నారు.

అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం విఫలం

బీఎస్పీ నిడదవోలు అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్

ఉండ్రాజవరం, ఏప్రిల్ 2: ప్రభుత్వం గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి చేయడంలో తీవ్రంగా విఫలమయ్యిందని బీఎస్పీ నియోజవర్గ అభ్యర్థి గుమ్మా పు చిత్రసేన్ విమర్శించారు. మంగళవారం ఆయన మండలంలోని సూర్యారావుపాలెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, ప్రచారంలో ఉన్న శ్రద్ధ, అభివృద్ధి చేయడంలో లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలకు తమ పార్టీ రంగులు వేసేందుకు వేల కోట్లు ఖర్చు చేసిందని, ఆ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేప ట్టొచ్చని అన్నారు. అయినా ప్రభుత్వం అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేసిందని చిత్రసేన్ ఆరోపించారు. కార్యక్రమంలో మర్రి మహాలక్ష్ముడు, చల్లాబత్తుల సత్యనారాయణ, నల్లి రమేష్, మర్రి మహాలక్ష్ముడు, గుమ్మాపు వాసు, బత్తిన ఆశీర్వాదము, అంబటి పుల్లారావు, ఎం.చింతరాజు, గంగులూరి రమేష్ పాల్గొన్నారు.

చాగల్లులో చలివేంద్రం ఏర్పాటు

చాగల్లు, ఏప్రిల్ 2: చాగల్లులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, గ్రామ పంచాయతీ సంయుక్తంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని తహశీల్దార్ ఎం.సావిత్రి, ఎస్ఐ పి.నాగరాజు సంయుక్తంగా ప్రారంభించారు. స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లోను, కాకతీయ కళ్యాణమండపం సమీపంలోను చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ వితరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎల్.రవికుమార్, సంస్థ సభ్యులు జేవీకే ప్రసాద్, కొఠారు శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎండల్లో ఎక్కువగా తిరగొద్దు

ఉండ్రాజవరం, ఏప్రిల్ 2: తీవ్ర ఉష్ణోగ్రతల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ ఆర్.ఉషాదేవి చెప్పారు. మంగళవారం వడ్లూరులో వడదెబ్బ- జాగ్రత్తలుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బయట ఎక్కువగా తిరగరాదని, శీతలపానీయాలు తాగరాదని, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పళ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వారిని నీడకు తీసుకువెళ్లి తడి బట్టతో శరీరం తుడవాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం లేదా ఉప్పు కలిపిన మజ్జిగను తాగించాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఎమ్.సుబ్రహ్మణ్యం, ఆరోగ్య సిబ్బంది జి.శ్రీనివాస్, నాగమణి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దుద్దుకూరులో లారీ కార్మికుల సమ్మె

దేవరపల్లి , ఏప్రిల్ 2: వేతన ఒప్పందం కోసం మండలంలోని దుద్దుకూరులో 11 రోజులుగా సమ్మె చేస్తున్న లారీ కార్మికులను క్వారీ, క్రషర్ యజమానులు పట్టించుకోవడం లేదని కార్మిక సంఘం నాయకులు ఎస్‌కే.మస్తాన్, ఆకాశ్ విమర్శించారు. దుద్దుకూరులో లారీ కార్మికులు సమ్మె చేస్తున్నా యజమానులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని, వేతనాలు పెంచకపోతే సమ్మె విరమించేది లేదన్నారు. వీరికి మద్దతుగా స్థానిక సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ, వైసీపీ నాయకుడు కొడవటి బుజ్జిబాబు, బీసీ సంఘం నాయకుడు పేరయ్య, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఏడుకొండలు, బాజీ, పోసి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

1600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

దేవరపల్లి, ఏప్రిల్ 2: ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో సారా బట్టీలపై దాడులు చేసి 90లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ కేవీ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా 1600లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన గుబ్బల శ్రీనును అరెస్టు చేసినట్టు చెప్పారు. అలాగే పాత నిందితులను దేవరపల్లి తహశీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్టు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుగుడుమెట్టలో వైసీపీ నాయకుల వాగ్వాదం

తాళ్లపూడి, ఏప్రిల్ 2: మండలంలోని తిరుగుడుమెట్ట గ్రామంలో వైసీపీలో రెండు వర్గాలు ఉన్నాయంటూ గ్రామానికి వచ్చిన ఎంపీ అభ్యర్థి ఎదుట స్థానిక ఎంపీటీసీ వర్గం తెలిపింది. గ్రామానికి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసు వస్తారని తెలిసి గ్రామం మొదట్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయాలని సమాచారం అందించారు. అయితే ముందుగా శ్రీనివాసు.. సర్పంచ్, వల్లభశెట్టి చిన్ని వర్గం వద్దకు వెళ్లి తిరుగు ప్రయాణంలో అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చారు. ఎంపీటీసీ పాప, రవి దంపతులు, మెప్పెల్లి సువర్ణరాజు, జొన్నకూటి భరత్, కొఠారు సత్యనారాయణ, అల్లూరి శేషాద్రి తదితరులు మాట్లాడుతూ తిరుగుడుమెట్ట వైసీపీలో రెండు వర్గాలున్నాయని, ఎంపీ అభ్యర్థి వస్తున్న విషయం తమకు తెలియనివ్వలేదని ఆరోపించారు. సర్పంచ్ వర్గంతో కలిసి పనిచేసేది లేదని ఖరాకండీగా చెప్పగా అప్పుడే అక్కడకు వచ్చిన సర్పంచ్ వర్గం శ్రీనివాసు ఎదుటే వాగ్వాదానికి దిగింది. రెండు వర్గాలను సముదాయించలేక ఆయన అక్కడి నుంచి జారుకున్నారు.

పెన్షన్లకు.. టెన్షనెందుకు!

- ఉందిగా సచివాలయ వ్యవస్థ
- ఇంటింటికీ పింఛను పంపిణీ సులువే
- జిల్లాలో 5 వేల మంది సచివాలయ ఉద్యోగులు
- 4 రోజులు.. 2.44 లక్షల పింఛన్ల పంపిణీ



(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

వైసీపీ ఏలికల తీరుతో వలంటీర్ల విధులకు ఎన్నికల సంఘం పరిమితి విధించడంతో ఈ నెల వారు పింఛన్లు ఇవ్వడానికి అవకాశం లేదు. దీంతో పింఛన్ల పంపిణీపై లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితికి పరోక్షంగా, ప్రత్యక్షంగా జగన్ ప్రభుత్వమే కారణమన డంలో సందేహం అవసరం లేదు. అయితే సచివాలయ సిబ్బందితో పింపిణీ చేయించే వెసులుబాటు ఉండడంతో ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు. ఐదేళ్లుగా వలంటీ ర్లను ఇళ్లకు పంపించి పింఛన్లు బట్వాడా చేశారు. ఇప్పుడు ఎన్నికల సంఘం ఆదేశాలతో వాళ్లు పింఛన్లు ఇవ్వడానికి వీల్లేదు. దీంతో సచివాలయ సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి, బిక్కవోలు, చాగల్లు, దేవరపల్లి, గోకవరం, గోపాలపురం, కడియం, కోరుకొండ, కొవ్వూరు అర్బన్, రూరల్, నల్లజర్ల, నిడదవోలు అర్బన్, రూరల్, పెరవలి, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, రాజానగరం, రంగంపేట, సీతానగరం, తాళ్లపూడి, ఉండ్రాజవరం మండలాల్లో అభయహస్తం 5809, అమరావతి ల్యాండ్‌లెస్‌పూర్ 3, సీకేడీయూ ప్రభుత్వ 186, ప్రైవేటు 261, డప్పు కళాకారులు 749, దివ్యాంగ 33194, డీఎంహెచ్‌వో సంబంధిత 1831, ఫిషర్‌మెన్ 1932, ఓఏపీ 121658, కళాకారులకు 154, సైనిక సంక్షేమ 18, ఒంటరి మహిళ 9149, కల్లుగీత కార్మికులు 2488, చర్మకారులు 858, ట్రాన్స్‌జెండర్లు 61, నేతకారులు 1338, వితంతు 65041 కలిపి మొత్తం 2,44,730 మంది పింఛను లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలోని 512 సచివాలయాల్లో 4944 మంది ఉద్యోగులు ఉన్నారు. మొత్తం పింఛన్లను సచివాలయ సిబ్బందికి విభజిస్తే ఒక్కొక్కరు రోజుకు సరాసరి 80 పింఛన్లు పంపిణీ చేయాల్సి వస్తుంది. ఈ నెల 3(నేడు) నుంచి 6వ తేదీ వరకూ పింఛన్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.4 రోజుల్లో 3వ తేదీన బ్యాంకుల నుంచి సచివాలయ సిబ్బంది డబ్బులు డ్రా చేయడం, ట్యాబ్‌లలో యాప్ తదితర ప్రక్రియ చూసుకున్నా.. 3 నుంచి 6వ తేదీ వరకూ 4 రోజుల్లో పింఛన్లు బట్వాడా చేయాల్సి ఉంటుంది. రోజుకు ఒక్కొక్కరు సరాసరి 25 పంపిణీ చేసినా నాలుగు రోజుల్లో పూర్తవుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వలంటీర్లు లేకపోయినా పింఛన్ల పంపిణీలో ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు.

వలంటీర్లను వంచించి..

దేశంలో ఎక్కడా లేని విధంగా స్వలబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం యువత జీవితాలతో ఆటలాడుకొంది. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. వలంటీరు వ్యవస్థను తెర పైకి తీసుకొచ్చింది. ఎప్పటికైనా జీవితాలు బాగుంటాయనే ఉద్దేశంతో పీజీలు చదివిన వాళ్లు కూడా నెలకు కేవలం రూ.5 వేలు ఇచ్చే ఉద్యోగానికి తలొగ్గక తప్పలేదు. తీరా ఉద్యోగంలో చేరిన తర్వాత స్పష్టమైన విధులు(జాబ్ చార్టు) లేకుండా ఇష్టాను సారం ఊడిగం చేయించుకున్నారు. చివరికి వైసీపీ సభలకు జనాలను తరలించే బాధ్యత కూడా వారికే అప్పజెప్పారు. వలంటీరు అంటే సేవకులని, వారిది ఉద్యోగం కాదని చాలా సందర్భాల్లో వైసీపీ నాయకులు చెప్పుకొచ్చారు. జగన్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ తమ సైన్య మంటూ జగన్ ఊదరగొట్టారు. చివరికి ఎన్నికల సంఘం ఆదేశా లతో వారిని పింఛన్ల పంపిణీకి సైతం పక్కన పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ముందు నుంచీ అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికా రుల నుంచి ఒత్తిడి భరిస్తూ ఉద్యోగాలను(సేవ)ను నెట్టుకొచ్చారు. కానీ అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయి. వెనుదిరిగి చూస్తే వలంటీరు పేరుతో యువత చేసిన ఊడిగం తప్ప.. వారికి జరిగిన మేలు మాత్రం కానరాని పరిస్థితి ఉంది. ఇప్పటికీ వాళ్లను ఏదో విధంగా మాటలతో మభ్యపెడుతుండడం గమనార్హం.

నేరుగా డబ్బులు జమచేస్తే..

జిల్లాలోని 2.44లక్షల మంది లబ్ధిదారుల్లో సుమారు 5వేల మందికి ఇంటికి వెళ్లి అందజేయాల్సిన పరిస్థితి ఉంది. మిగతా వారికి ఖాతాల్లో నేరుగా రైతు బంధు మాదిరిగా పింఛను సొమ్ము జమచేసినా ఇబ్బందులను అధిగమించవచ్చు. కానీ జగన్ ప్రభుత్వం స్వీయ లబ్ధి కోసం వలంటీరు వ్యవస్థను సృష్టించి ఇంటికి పింఛను పంపిణీ మాటున వైసీపీ పార్టీ ప్రచారం చేయించుకొంది. నెలకు కేవలం రూ.5వేలు చేతిలో పెట్టి ఐదేళ్ల పాటు వారి జీవితాలతో ఆడుకొంది. తాము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేసినా అధికార దండంతో నిరసన గళాన్ని నొక్కేసింది. గత ప్రభుత్వంలో ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత కూడా పింఛను పంపిణీ సాఫీగా సాగేది. ఎప్పటి మాదిరిగానే ఆయా వార్డులకు, గ్రామాలకు కేటాయించిన ఉద్యోగులు వెళ్లి పింఛను అందజేసేవారు. ఈ విధానానికి టీడీపీ ఎలాంటి స్వీయ లబ్ధిని ఆపాదించని కారణంగా ఇబ్బందులు ఉండేవికావు. గతంలో ఎన్నడూ ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత కూడా ఇప్పటి మాదిరిగా సమస్య ఉత్పన్నం కాలేదు. వైసీపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వలంటీరు పేరుతో యువతకు భద్రమైన ఉద్యోగం లేకుండా చేసింది. ప్రస్తుతం వారి విషయంలో జరుగుతున్న పరిణామాలు ఇదే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి.

నేడు పింఛన్ల పంపిణీ డౌటే

- ఇంకా బ్యాంకులకు చేరని డబ్బు
- నేటి నుంచి 6వ తేదీ వరకూ పంపిణీకి నిర్ణయం
- ఉదయం 7 నుంచి రాత్రి 7గంటల వరకూ సచివాలయాల్లో పంపిణీ



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి): పింఛన్‌దార్లతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోంది. వలంటీర్లను దూరం పెట్టడంవల్ల ఇబ్బంది కలిగిందని చెబుతున్న ప్రభుత్వం మంగళవారం కూడా జిల్లాలకు పింఛన్ల సొమ్ము పంపలేదు. బుధవారం జమయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతు న్నారు. ఒకవేళ బుధవారం డబ్బు వచ్చినా బ్యాంక్‌లు 10 గంట లకు తెరచి లావాదేవీలు ఆరంభించేసరికి కనీసం 11 గంటలు అవుతుంది. వాటి ని అన్ని సచివాలయాలకు చెందిన నిర్దేశిత ఉద్యోగులు వెళ్లి డ్రా చేసుకుని రావాలి. ప్రతి ఊరిలోనూ బ్యాంకులు ఉండవు. ఈ నేపథ్యంలో బ్యాంకుల్లో డబ్బు జమ అయినా, డ్రా చేయడానికి సమయం పడుతుంది.దీంతో బుధవారం కూడా పింఛన్లు పంపిణీ చేసే అవకాశాలు తక్కువ.

నేటి నుంచి 6 వరకూ పంపిణీ : కలెక్టర్ మాధవీలత



ఏప్రిల్ నెలలో సామాజిక భద్రత సవరించిన విధానం ప్రకారం ఈ నెల 3 నుంచి 6వతేదీ వరకూ పంపిణీ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత తెలిపారు. మంగళవారం జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు, బ్యాంకర్లతో ఆమె తన చాంబర్ నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదట 8వతేదీ వరకూ పంపిణీ అని చెప్పారు.దీనిని 6వ తేదీకి కుదించారు. విభిన్న దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారు వీల్ చైర్లకు పరిమితమైన వారు, యుద్ధవీరుల వృద్ధ వితంతువు వంటివారికి బుధవారం ఉదయం 11గంటల నుంచే ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన వారికి గ్రామ, వార్డు సచివాలయాలలో పంపిణీ చేస్తారన్నారు. ఈ మేరకు ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకూ సచివాలయ ఉద్యోగులు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ ఆఫీసుల్లోనే ఉండి తమకు నిర్ధేశించిన పెన్షన్లను పూర్తిగా పంపిణీ చేయాలన్నారు . పింఛన్‌దార్లకు తగిన నీడ, సిటింగ్ మంచినీటి సౌకర్యాలను సంబంధిత గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, బ్యాంక్‌ల నుంచి డబ్బు డ్రా చేయించి వార్డు అడ్మిన్లు, వెల్ఫేర్ సెక్రటరీ, పంచాయతీ కార్యదర్శి ద్వారా పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 2,43 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు

యువరాజ్‌మాల్ వై.స్క్రీన్1	కింగ్ ఆఫ్ గాడ్జిల్లా
వై.స్క్రీన్2	ప్రేమలు
దేవిశ్రీ(గాయత్రి)	ఓం బీం బుష్
అనన్య	డీజే టిల్లు-2

నిడదవోలు

వీ మ్యాక్స్	ప్రేమలు
రాధాకృష్ణ	భీమా
శ్రీగణపతి	ఓం బీం బుష్

దేవరపల్లి

శ్రీరామ్ సినీ మ్యాక్స్	గామి
శ్రీరామ్ సినీ మ్యాక్స్	భీమా

నల్లజర్ల

శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్1	భీమా
స్క్రీన్ 2	ప్రేమలు
శ్రీనివాస	గామి